ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

మెదక్



20

మంగళవారం 1 ఆగస్టు 2017

మొక్కలను నాటి

పర్యావరణాన్ని రక్షించండి

- అందరూ భాగస్వాములు కావాలి
- కలెక్టర్ భారతిహోళికేరి



ఇండోర్ స్టేడియం ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న కలెక్టర్ భారతిహోళికేరి

కాంప్లెక్స్@కబ్జా



రోజురోజుకు రోడ్డు పక్కనున్న భూముల విలువ పెరుగుతుండటంతో కబ్జారాయుళ్లూ అలాగే పుట్టుకొస్తున్నారు. సరైన రికార్డుల్లేని భూములను గమనించి కొందరు దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నారు. వెల్దుర్తిలో రూ.లక్షల విలువ చేసే పానాది జాగను మాయం చేసి షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నారు. కాపాడండి సార్లో.. అని స్థానికులు మొరపెట్టుకుంటున్నా సర్వే పేరుతో అధికారులు కాలం వెళ్లదీస్తున్నారు.

- వెల్దుర్తిలో రహదారి పక్కనభూమి పరాధీనం
- డెయిరీ ఫాం పేరుతో షాపుల నిర్మాణం
- మాన్యువల్ సర్వేతో తేలని వివాదం
- డిజిటల్ సర్వే చేయాలంటున్న అధికారులు
- వివాదాస్పద భూమి విలువ రూ.లక్షల్లో

5

వెల్దుర్తిలో నిర్మాణంలో ఉన్న దుకాణ సముదాయం

క్రమబద్ధీకరణ అడియాసేనా?

- రెగ్యులరైజ్ కోసం ఎన్నో రోజులుగా ఎదురుచూసిన స్కోర్ ఉద్యోగులు
- విలీనమై పన్నెండేళ్లయినా దక్కని ఫలితం
- ఉమ్మడి జిల్లాలో 60 మంది సిబ్బందికి నిరాశ

4 లో

కలెక్టరేట్ వద్దే పడిగాపులు

- మండల కేంద్రాల్లో ప్రజావాణి నిలిపేశారన్న విషయం తెలియని ప్రజలు
- పల్లెల్లో కొరవడిన ప్రచారం

4 లో



అధికారుల కోసం ఎదురుచూస్తున్న మహిళలు

ఈ-పాస్ అమలయ్యేనా?



- గ్రామాల్లో బిగించని యంత్రాలు
- ఈ నెల నుంచే అమలవుతుందంటున్న యంత్రాంగం
- ఆందోళన వీడని హమాలీలు
- నేటికీ రేషన్ షాపుల్లోకి చేరని బియ్యం

5 లో

జిల్లాలో పంపిణీ చేసిన ఈ-పాస్ యంత్రం

ఇంటర్వ్యూ



18000 మొక్కలు నాటుతాం

- ప్రభుత్వ పాఠశాలల్లో 2 శాతం పెరిగిన అడ్మిషన్లు
- ఇక నుంచి అన్ని తరగతులకు ప్రత్యేక ప్రణాళిక
- ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ శ్యాంప్రసాద్‌రెడ్డి

సిద్ది పేట టౌన్: హరితహారంలో భాగంగా జిల్లాలోని పాఠశాలల్లో సుమారు 18000 మొక్కలు నాటనున్నట్లు ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ శ్యాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. పలు విషయాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో ఎంత శాతం మేరకు అడ్మిషన్లు పెరిగాయి ?

ఈ విద్యా సంవత్సరం 2 శాతం మేరకు అడ్మిషన్లు పెరిగాయి.

ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల పెరుగుదలకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

బడిబాట కార్యక్రమాల ద్వారా ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాం. ఆయా గ్రామాల్లోని అన్ని వర్గాల ప్రజలతో కలిసి అడ్మిషన్ల పెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నాం.

విద్యార్థులు తక్కువగా ఉన్న పాఠశాలలపై చర్యలేమిటి ?

విద్యార్థులు తక్కువగా ఉన్న పాఠశాలలను సర్వే చేస్తున్నాం. తక్కువకు గల కారణాలను తెలుసుకుంటున్నాం. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తున్నాం.

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు ఉన్నాయా ?

మంత్రి హరీశ్‌రావు సహకారంతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఫర్నిచర్, టాయిలెట్స్, మంచినీరు తదితర సౌకర్యాలను కల్పించాం.

ఉపాధ్యాయుల్లో వృత్తినైపుణ్యం పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు ?

ఎస్‌సీఈఆర్‌టీ ఆదేశాల మేరకు ఉపాధ్యాయుల్లో వృత్తినైపుణ్యం పెంచడానికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాం.





శిక్షణ ఇస్తున్న ఇన్‌స్ట్రక్టర్ , హ్యాండ్ ఎంబ్రాయిడరీ పై శిక్షణ పొందుతున్న మహిళలు

ఉపాధికి మార్గంగా శిక్షణ

- చేతితో ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్ శిక్షణపై ఆసక్తి చూపుతున్న మహిళలు
- ఉపాధి కోర్సుకు మంచి స్పందన
- ప్రధానమంత్రి కౌసల్య వికాస్ యోజన కింద రెండు నెలల పాటు శిక్షణ

హుస్నాబాద్ : హుస్నాబాద్ పట్టణంలోని ఎస్‌బీహెచ్ కార్యాలయం ముందు ప్రతాప్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హ్యాండ్ ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్ శిక్షణపై మహిళలు అసక్తి కనబర్చుతున్నారు. ప్రధానమంత్రి కౌసల్య వికాస్ యోజన కింద మహిళలకు ఇందులో రెండు నెలల పాటు శిక్షణ ఇస్తున్నారు. మొదటి దఫాలో హైండ్ ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్‌పై శిక్షణ ఇసున్నారు. అలాగే బ్యూటీషియన్, స్పోకెన్ ఇంగ్లిష్, టైలరింగ్, కంప్యూటర్ వంటి వాటిపై శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలో హ్యాండ్ ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్‌పై నాలుగు బ్యాచ్‌లకు ఒక బ్యాచ్‌కు నాలుగు గంటల చొప్పున నేర్పిస్తున్నారు. దాదాపు 120 మంది ఇందులో శిక్షణ పొందుతున్నారు. శిక్షణకు సంబంధించిన మెటీరియల్‌ను ఉచితంగా మహిళలకు అందిస్తున్నారు. రెండు నెలల శిక్షణ అనంతరం పరీక్ష నిర్వహించి ఇందులో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేస్తారు. ప్రతాప్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు దాదాపుగా నాలుగు వేల మందికి వివిధ పనులపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.మహిళలకు ఈ శిక్షణ స్వయం ఉపాధికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు. ప్రస్తుతం మగ్గం వర్క్‌లు అతివల మనసును దోచేస్తున్నాయి. మగ్గం వర్క్స్‌లో డిజైన్ చేసిన చీరలతో పాటు అందుకు అనువైన డిజైన్ జాకెట్లు ధరించడానికి మహిళలు ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఇది నేర్చుకుంటే మంచి ఉపాధి పొందే అవకాశాలున్నాయి. మగ్గం వర్క్స్ డిజైన్ చేస్తే రోజుకు దాదాపుగా రూ. 300 నుంచి రూ. 400 వరకు ఉపాధి లభిస్తుంది. అందుకే మహిళలు ఆసక్తి కనబర్చుతున్నారు.



హ్యాండ్ ఎంబ్రాయిడరీపై శిక్షణ పొందుతున్న మహిళలు

4 వేల మంది మహిళలకు శిక్షణ ఇచ్చాం



ప్రతాప్ ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా వివిధ రంగాలపై దాదాపు నాలుగు వేల మంది మహిళలకు శిక్షణ ఇచ్చాం. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచితంగా ఈ శిక్షణ ఇస్తున్నాం. ప్రస్తుతం హైండ్ ఎంబ్రాయిడరీ,మగ్గం వర్క్స్‌పై శిక్షణ ఇస్తున్నాం. రెండవ బ్యాచ్‌లో కుట్టుమిషన్, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లిష్, బ్యూటిషియన్ కోర్సులు వంటి వాటిపై కూడ శిక్షణ ఇచ్చే అవకాశం ఉంది.రెండు నెలల పాటు శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు ప్రధానం చేస్తాం.

- సీహెచ్ సృజన,శిక్షణ కేంద్రం ఇన్‌చార్జి

ఉపాధికి ఎంతో ఉపయోగపడుతుంది



ఈ శిక్షణ పొందిన మహిళలు దీంతో భవిష్యత్తులో ఉపాధి పొందవచ్చు. ఇందులో శిక్షణ పొందడంతో సర్టిఫికెట్ కూడ లభిస్తుంది. కొద్దోగొప్పో చదివిన మహిళలకు కూడ ఈ శిక్షణ ఇవ్వడం సంతోషం.

- నాగశ్రీ

మంచి శిక్షణ ఇస్తున్నారు.



ఇంటి వద్ద ఖాళీగా ఉండే వారికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుంది. ఇక్కడ మంచి శిక్షణ ఇస్తున్నారు. ఇది నేర్చుకున్న తరువాత పని చేస్తే ఆర్థికంగా ఎదగవచ్చు. ఇలాంటి శిక్షణలు ఉచితంగా పెట్టడం అభినందనీయం.

- ఎస్. శ్వేత

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

ఉద్యోగపర్వం

- చందుల వీరసోమయ్య, ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షుడు



ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సి ఉంది. వారి కుటుంబ శ్రేయస్సు కోసం కొన్ని సౌకర్యాలు కల్పించాలి. కాలక్రమేణా విశ్రాంత ఉద్యోగుల పింఛన్లు, రావాల్సిన ఆర్థిక లావాదేవిలు సులభతరం కావడం చాలా సంతోషకరం. కాని ఇంకా చాలా సమస్యలున్నాయి. పీఆర్సీ సిఫారసు మేరకు 70 సంవత్సరాలకు 15శాతం అదనపు పెన్షను ఇవ్వాలి. 2000 సంవత్సరం నుంచి కాకుండా 1968 నుంచి తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వారికి ఇన్సెంటివ్ ఇవ్వాలి. పీఆర్సీ బకాయిలు రెండు వాయిదాల్లో చెల్లించాలి. గృహవసతి లేని వారికి డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేయాలి. డబ్బు చెల్లింపులు లేకుండా అన్ని ఆసుపత్రుల్లో వైద్య సౌకర్యం కల్పించాలి. సీనియర్ సిటిజన్లకు బస్సు చార్జీల్లో 50శాతం రాయితీ ఇవ్వాలి. ప్రతి జిల్లాలో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలి.

- హుస్నాబాద్

ఆలయం చుట్టూ ప్రదక్షిణలు ఎందుకో తెలుసా

భక్తి



- కోహెడ ప్రసాదరావు, పురోహితుడు



పూర్వ కాలంలో గణపతి తన తల్లిదండ్రులైన పార్వతి పరమేశ్వరులకు ప్రదక్షిణలు చేసి భూ మండల ప్రదక్షిణ చేసినంత ఫలితాన్ని పొందారు. ప్రదక్షిణ అర్థం ఏమిటంటే.. ప్ర అంటే పాపాలకు నాశనం, ద అంటే మన కోరికలు తీర్చుమని, క్షి అంటే మళ్లీ మంచి జన్మ కావాలని, ణ అంటే మన అజ్ఞానం పోయి ఆత్మజ్ఞానం కావాలని అర్థం. ఆలయ ప్రదక్షిణ భూ ప్రదక్షిణ అవుతుంది. హే భగవాన్ నేను నిన్నే అనుసరిస్తూ నీ చుట్టూ తిరుగుతున్నానని అర్థం. ప్రదక్షిణలు చేసేప్పుడు ఆ అలయంలోని దేవునికి సంబంధించిన శ్లోకం కాని, మంత్రం కాని చదవాలి. ఒకవేళ అవి తెలియపోతే ఆ ఆలయంలోని దేవున్ని మనస్సులో తలుచుకుంటూ ప్రదక్షిణ చేయాలి.

- హుస్నాబాద్

ఆహార పదార్థాల కల్తీని సహించం

- మనోహరాబాద్ పోలీసుస్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ చందనాదీప్తి



మనోహరాబాద్ పోలీసుస్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ

మనోహరాబాద్ (తూప్రాన్): ఆహారపదార్థాల కల్తీ నివారణ, శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ చందనాదీప్తి పేర్కొన్నారు. సోమవారం మెదక్ జిల్లా మనోహరాబాద్ పోలీసుస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా సరిహద్దుగా మనోహరాబాద్ ఉన్నందున అప్రమత్తంగా ఉండేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె చెప్పారు. కంపెనీలు, హైవేపై రద్దీ ప్రదేశాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమన్నారు. ఆహార పదార్థాల కల్తీని అరికట్టడానికి టాస్కిఫోర్సు టీమ్‌లను ఏర్పాటు చేశామని, సంబంధిత పోలీసుస్టేషన్ ఎస్‌ఐలను అప్రమత్తం చేసినట్లు చెప్పారు. కల్తీలపై పోలీసులు ప్రజల్నీ చైతన్యులను చేస్తున్నట్లు చందనాదీప్తి పేర్కొన్నారు. మనోహరాబాద్ కొత్త పోలీసుస్టేషన్‌లో సిబ్బంది కొరత ఉందంటూ 28 మంది సిబ్బందిని నియామకం చేసినట్లు చెప్పారు. త్వరలోనే కొత్తవారిని పోస్టింగ్ చేయడం జరుగుతుందని, స్వంత భవనాలు కూడా నిర్మాణం చేయనున్నట్లు ఎస్పీ చందనాదీప్తి పేర్కొన్నారు. ఇందులో మనోహరాబాద్ ఎస్‌ఐ వరప్రసాద్ పాల్గొన్నారు.

పంద్రాగస్టు వేడుకలను వైభవంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి

మెదక్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లాలో అంగరంగ వైభంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పంద్రాగస్టు వేడుకలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో అన్నిశాఖల అధికారులు సిబ్బందితో హాజరు కావాలని సూచించారు. సంక్షేమవసతిగృహాల విద్యార్థులు, ఇతర పాఠశాలల విద్యార్థులను ప్రత్యేక వాహనాల ద్వారా తరలించాలని, డీఈవో, సంక్షేమ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలన్నారు. విద్యార్థులకు బిస్కెట్లు, వాటర్‌ప్యాకెట్లు అందించేలా చర్యలు చేపట్టాలని డీఎస్‌వోను ఆదేశించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఇతర ప్రజాప్రతినిధులకు తగు సీట్లు కేటాయించి వారిని ఆహ్వానించాలని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్‌కలెక్టర్ సురేష్‌బాబు, డీఆర్‌వో రామానుజాచార్యులు, డీఆర్‌డీవో సీతారామారావు, ఆర్డీవోలు నగేష్, వెంకటేశ్వర్లు, ఏవో బలరాం, డీఎస్పీ నాగరాజు ఇతర అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ భారతిహోళికేరి



హాజరైన అధికారులు

కరదీపికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

మెదక్ అర్బన్: 25వ జాతీయ బాలల సైన్స్ కాన్వెస్ కరదీపికను సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి, జిల్లా విద్యాశాఖాధికారి సరోజినిదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అక్టోబర్ రెండో వారంలో జిల్లా స్థాయి ఎంసీఎస్‌సీ ప్రోగ్రాంను నిర్వహించనున్నట్లు డీఎస్‌వో తెలిపారు. అందుకోసం ఆగస్టు మూడో వారంలో జిల్లాలోని సైన్స్ ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

చిన్నారులకు రక్ష.. రుబెల్లా టీకా

చిన్నారులకు రక్షలాంటిదైన రుబెల్లా టీకాపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి వైద్యాధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుబెల్లా టీకా వేయించడం వల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు భయంకరమైన వ్యాధులు దరిచేరకుండా పరిరక్షిస్తుందన్నారు. ఈ టీకాపై ఆగస్టు 3న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ టీకా 9 నెలల నుంచి 15వ సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఇంజెక్షన్ ద్వారా అందిస్తారని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో 2 లక్షల 969 పిల్లలను గుర్తించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, మెదక్ ఆర్డీవో మెంచు నగేష్, పీహెచ్‌సీల మెడికల్ ఆఫీసర్లు, డీఈవో సరోజినిదేవి తదితరులు పాల్గొన్నారు.

కాళ్లకల్ పెద్దచెరువులో ఇద్దరు ఇంటర్ విద్యార్థుల గల్లంతు

- ఆలస్యంగా గుర్తించిన కుటుంబీకులు
- మృతులు నిజామాబాద్ జిల్లా వాసులు



చెరువు గట్టు వద్ద షరీఫ్ తండ్రి అన్వర్



చెరువు గట్టుపై దుస్తులు

తూప్రాన్: కళాశాలకు సెలవులు రావడంతో చిన్నాన్న కొడుకుతో కలిసి తల్లీ దండ్రుల వద్దకొచ్చాడు. ఇద్దరు కలిసి సరదా కోసం ఈత కొట్టేందుకు చెరువులోకి వెళ్లి గల్లంతయ్యారు. ఆలస్యంగా గుర్తించడంతో గాలింపులు చేపడుతున్నారు. ఈ సంఘటన మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లాకు చెందిన అన్వర్ షరీఫ్ కుటుంబం కొద్దిరోజుల క్రితం మెదక్ జిల్లా కాళ్లకల్‌కు విచ్చేసింది. అన్వర్ షరీఫ్ ఓ ప్రైవేటు పరిశ్రమలో పనిచేస్తున్నాడు. అన్వర్ షరీఫ్ కుమారుడు అక్బర్ షరీఫ్ (17) నిజామాబాద్‌లోని ఎస్ఆర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. నిజామాబాద్‌లో ఉండే అన్వర్ షరీఫ్ తమ్ముడు ఉస్మాన్ షరీఫ్ కుమారుడు నుమాన్ షరీఫ్ (17) సైతం ఇదే కళాశాలలో చదువుతున్నాడు. కళాశాలకు సెలవులు రావడంతో అక్బర్ షరీఫ్, నుమాన్ షరీఫ్ ఇద్దరు కలిసి కాళ్లకల్‌కు విచ్చేశారు. ఊరు పక్కనే ఉన్న పెద్దచెరువులో సోమవారం ఈత కొట్టేందుకు వరుసకు సోదరులు ఇద్దరు వెళ్లారు. సాయంత్రానికి ఇంటికి రాకపోవడంతో పలు చోట్ల గాలించారు. చెరువు కట్టపై ఇద్దరు బట్టలు ఉండటంతో చెరువులో గాలింపు చేపట్టారు. రాత్రి 10.30 గంటల వరకు ఇరువురి ఆచూకీ లభించలేదు. చెరువులోనే మునిగిపోయి ఉంటారని భావిస్తున్నారు.

ఉద్యోగ భద్రత కోసమే మింట్ కాంపౌండ్ దిగ్బంధం

- ఎస్పీఎం కార్మికుల మెరుపు సమ్మె
- తెలంగాణ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ వర్కర్స్ అసోసియేషన్ (ఎస్పీఎం) రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ వెంకన్న

తూప్రాన్: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ తెలంగాణ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్రశాఖ పిలుపు మేరకు సోమవారం నుంచి ఆకస్మాత్తుగా మెరుపు సమ్మె చేపట్టారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఉద్యోగులు నియమిస్తు ఆదివారం రోజే నియామకపు పత్రాలు రాష్ట్ర వ్యాప్తంగా అందజేశారు. అదే విధంగా ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఈఎస్‌ఐ, పీఎఫ్ లేదన్న కారణంతో ఉద్యోగులుగా తీసుకోలేదు. దాంతో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు సోమవారం .9 గంటల నుంచి ఆకస్మాత్తుగా మెరుపు సమ్మెలోకి వెళ్లారు. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రాలలో పనిచేస్తున్న రిపేరు కార్మికులందరినీ క్రమబద్ధీకరించాలని, ఈఎస్‌ఐ, పీఎఫ్‌తో సంబంధం లేకుండా క్రమబద్ధీకరించాలని, విద్యుత్ సంస్థ రెగ్యులరైజ్ చేస్తున్న 24 వేల పోస్టుల్లో తమను చేర్చాలని, వయస్సు, విద్యార్హతలతో సంబంధం లేకుండా క్రమబద్ధీకరించాలని, ఆకారణంగా ఏ కార్మికుడిని కాంట్రాక్టర్ తొలగించరాదంటూ డిమాండ్ చేస్తున్నారు. ఉదయం నుంచి ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రాలు మూతవేసి సమ్మె చేస్తున్నారు. ప్రస్తుతానికి ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రంలో ఉన్న స్టాక్‌లను రైతులను అందజేస్తుండగా, రైతులే లోడింగ్ చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్‌లు మంగళవారం నాటికి అయిపోనుండగా, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను అందజేసే వీలు లేకుండా పోనుంది. తూప్రాన్ మండలం పోతరాజుపల్లిలోని ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రంలో కాంట్రాక్టు ఉద్యోగులు యశ్వంత్‌రెడ్డి, లాయక్, గణేష్‌గౌడ్, మహేందర్‌బాబు, రాజేశ్ తదితరులు సమ్మె చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రం మూసేసి, ఆందోళన చేస్తున్నారు.



సమ్మె చేస్తున్న ఎస్పీఎం కార్మికులు

నేడు మింట్‌కాంపౌండ్ దగ్బంధం

ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఈఎస్‌ఐ, పీఎఫ్‌లతో సంబంధంలేకుండా క్రబద్ధీకరించాలని తెలంగాణ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ వర్కర్స్ అసోసియేషన్ (ఎస్పీఎం) రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ వెంకన్న డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన 24వేల పోస్టుల్లో తమను చేర్చాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలంటు ఆగస్టు 1న హైదరాబాద్‌లోని మింట్ కాంఫౌండ్‌ను ఉదయం 7 గంటలకే దిగ్బంధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రాలలో పనిచేస్తున్న కార్మికులు కదలిరావాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్టర్, అధికారుల లోపమో ఈఎస్‌ఐ, పీఎఫ్‌లు జమా చేయలేదన్నారు. వాటితో సంబంధంలేకుండా ఉద్యోగంలోకి తీసుకోవాలన్నారు. అధికారులు, కాంట్రాక్టర్‌లు కుమ్మక్కయ్యారని వెంకన్న ఆరోపించారు. క్రమబద్ధీకరించే వరకు సమ్మెను విరమించమన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన 24 వేలల్లో తమను తీసుకోవాలని సీఎండీలు ప్రభాకర్‌రావు, రఘుమారెడ్డిలను కోరారు. ఇప్పటికే ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రాలలో సమ్మె పోస్టర్లు అతికించి మెరుపు సమ్మె చేస్తున్నట్లు వెంకన్న పేర్కొన్నారు.

పాఠశాలలోకి పాము

మెదక్ రూరల్: పాఠశాలలోకి పాము వచ్చింది. ఒక్కసారిగా విద్యార్థులు భయంతో పరుగులు పెట్టారు. ఇది గమనించిన స్థానికులు పామును పట్టుకొని కొట్టి చంపిన ఘటన హవేళీఘణపూర్ మండలం మద్దుల్‌వాయి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సోమవారం చోటు చేసుకుంది. మద్దుల్‌వాయి ప్రాథమిక పాఠశాల లోపలికి వెళ్తుండగానే పాము బయటకు వస్తుంది. అది చూసిన విద్యార్థులు భయంతో అక్కడ నుంచి పరుగులు పెట్టారు. అక్కడే ఉన్న రైతులు పామును కొట్టి చంపడంతో విద్యార్థులుఊపిరి పీల్చుకున్నారు.



కట్ల పాము

బురన్‌వాడి తండాను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

రేగోడు : నూతనంగా ఏర్పాటు చేయనున్న గ్రామ పంచాయతీలలో బురన్‌వాడి తండాను ఎంపిక చేయాలని తండా వాసులు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ గ్రామంగా బురన్‌వాడి తండా ఉందని, తండాలలో 480 జనాభా ఉందని దీనినే గ్రామ పంచాయతీగా గుర్తించాలని కోరారు. ,పూల్యానాయక్, రాములునాయక్, హేమ్లానాయక్, రవి ఉన్నారు.

క్రమబద్ధీకరణ అడియాసేనా?

- రెగ్యులరైజ్ కోసం ఎన్నో రోజులుగా ఎదురుచూసిన స్కోర్ ఉద్యోగులు
- విలీనమై పన్నెండేళ్లయినా దక్కని ఫలితం
- ఉమ్మడి జిల్లాలో 60 మంది సిబ్బందికి నిరాశ



నర్సాపూర్‌లోని విద్యుత్ శాఖ సబ్‌డివిజన్ కార్యాలయం

నర్సాపూర్: ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో కాంట్రాక్టు పద్ధతిన, క్యాజువల్‌గా పనిచేస్తున్న వారం దరినీ రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా గతంలో స్కోర్ (సంజయ్ కోఆపరేటివ్ రూరల్ ఎలక్ట్రిసిటీ) నుంచి వచ్చిన ఉద్యోగులను మాత్రం రెగ్యులరైజ్ చేయక పోవడంతో ఆ ఉద్యోగుల ఆశలు అడియాశల య్యాయి. గతంలో జోగిపేట కేంద్రంగా 1980లో సంజయ్ గ్రామీణ విద్యుదీకరణ సంస్థ ఏడు మండ లాలతో స్వయం ప్రతిపత్తితో విద్యుత్ సేవలందించేవి. అప్పటి పాలక వర్గం ఇందులోని ఉద్యోగుల నియామకాలు చేపట్టింది. అయితే విద్యుత్ సంస్కర ణలో భాగంలో 2005లో స్కోర్‌ను అప్పటి ఏపీసీపీ డీఎల్‌లో విలీనం చేశారు. విలీన ప్రక్రియలో భాగంగా పర్మనెంట్ వారిని విధుల్లోకి చేర్చుకోగా, కన్సాలిడేటెడ్‌పై పనిచేస్తున్న ఇతర ఉద్యోగులను అదేస్థితిపై కొనసాగిస్తూ విద్యార్హతలను బట్టి ఆయా పోస్టుల్లో విధులు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా 12ఏళ్ల క్రితం విలీనమైన స్కోర్ సిబ్బందిని విస్మరించడంతో వారు నిరాశకు గురవుతున్నారు. ప్రస్తుతం స్కోర్ నుంచి పనిచేస్తున్న వారిలో కొందరు ఇన్‌చార్జి ఏఈలుగా, మరికొందరు బిల్ కలెక్టర్లుగా పనిచేస్తున్నప్పటికీ వీరి విషయంలో ఏ నిర్ణయం తీసుకోలేదు. వీరిని ఉద్యోగులుగా గుర్తిస్తూ జీతం, టీఏ బిల్లులతో పాటు బదిలీలు చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో స్కోర్ ద్వారా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న వారిలో డిప్లమాకు చెందిన వారు 5మంది, క్యాజువల్ సిబ్బంది 55 మంది వరకు ఉన్నారు. వీరంతా ప్రస్తుతం మెదక్, నర్సాపూర్, నారాయణఖేడ్, సంగారెడ్డి తదితర ప్రాంతాలలో పని చేస్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ శాఖలో పని చేస్తున్న 20వేల మందికి పైగా కాంట్రాక్టు ఉద్యోగు లను రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల్లో తమ పేర్లు కూడా వస్తాయన్న ఆశతో ఉన్న స్కోర్ నుంచి వచ్చిన వారికి తీవ్ర నిరాశ కల్గించింది. ప్రస్తుత మెదక్ జిల్లాలో కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న 281 మందిని రెగ్యులరైజ్ చేస్తూ ఆర్డర్లు ఇవ్వగా స్కోర్ నుంచి వచ్చిన వారికి మాత్రం ఆ ఉత్తర్వులు రాలేదు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరిగిన ప్రసవాలు

- జిల్లా ఆస్పత్రిలో 310 ప్రసవాలకు 170 సాధారణమే
- సత్ఫలితాలిస్తున్న కేసీఆర్ కిట్ • ఆస్పత్రి సూపరింటెండెంట్



మాట్లాడుతున్న ప్రభుత్వ వైద్యులు

మెదక్ అర్బన్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్‌పథకంతో జిల్లా ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య రోజురోజుకు గణనీయంగా పెరుగుతుందని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక ఆస్ప త్రిలో గైనకాలజిస్ట్ డాక్టర్ యం.శివదయాల్, ఆర్వో చంద్రశేఖర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. జూన్ 2న కేసీఆర్ కిట్ పథకం ప్రారంభమైన తర్వాత ఆస్పత్రిలో 242 కాన్పులు జరిగాయన్నారు. జూలైలో రికార్డు స్థాయిలో జిల్లా ఆస్పత్రిలో 310 ప్రసవాలకు 170 సాధారణ కాన్పులు జరిగాయన్నారు. రెండు నెలల్లో ఇప్పటి వరకు 480 మందికి కేసీఆర్ కిట్‌లను అందజేశామన్నారు. గతేడాది మొత్తం 228 ప్రసవాలే అత్యధికంగా ఉండేవన్నారు. కానీ కేసీఆర్ కిట్ ఇస్తున్న సత్ఫలితాలతో ప్రస్తుతం ప్రసవాల సంఖ్య భారీగా పెరిగిం దన్నారు. సిబ్బంది కొరత ఉండడంతో ఇబ్బందులు తప్పడంలేదన్నారు. పాజిటీవ్ రక్తం అందుబాటులో ఉందని, నెగిటీవ్ రక్తం కావాల్సిన వారు ముందుగా చెబితే అందుబాటులో ఉంచుతామన్నారు. ఎన్ఎస్‌యూలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటున్నారన్నారు. మెదక్ జిల్లా ఆస్ప త్రికి రక్తనిధి కేంద్రం మంజూరైందన్నారు. వారం రోజుల్లోగా 10 బెడ్‌లతో ఐసీయూ ప్రారంభం కానుందన్నారు. ఐదు యూనిట్ల డయాలసిస్ కేంద్రం మంజూరైందన్నారు. మత్తు, పిల్లల వైద్యులు, గైనకాల జిస్టు పోస్టు లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి ఉన్నవారు తమకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నెలకు రూ.లక్షకు పైగా వేతనం చెల్లిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా 70శాతం సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని వివరించారు.

‘ప్రజావాణి’ పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా కేంద్రంలో శ్రమను తగ్గించడానికే
- ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం
- చేయలేనివి వుంటే నిదానంగా పరిష్కరిస్తాం • పరిష్కారం కాలేదని జిల్లాకు వస్తే తక్షణ చర్యలు
- కలెక్టర్ భారతిహోళికేరి



తూప్రాన్ ప్రజావాణిలో దరఖాస్తు దారులతో మాట్లాడుతున్న కలెక్టర్ భారతి హోళికేరి

తూప్రాన్: మండల స్థాయిల్లో ప్రజావాణి పకడ్బం దీగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ భారతి హోళికేరి అన్నారు. సోమవారం తూప్రాన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. మధ్యాహ్నం 1.30 వరకు ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరించిన ఆమె అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రజలిచ్చే సమస్యలు మండల స్థాయిలోనే ఉంటాయ న్నారు. ప్రజలు జిల్లా స్థాయికి రావడం, అప్లికేషన్ ఇవ్వడం, ఇచ్చిన దరఖాస్తులు ఇక్కడికే పంపించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో ప్రజావా ణిలో మండల అధికారులు, ప్రత్యేక అధికారులు దర ఖాస్తుల స్వీకరణ చేపడుతున్నట్లు చెప్పారు. సమస్య లు అక్కడికక్కడే పరిష్కరించనున్నామన్నారు. కొన్ని చేయగలగనివి ఉంటాయని, వాటిని తక్షణమే పరిష్క రించలేమన్నారు. దరఖాస్తుదారులు సమస్య పరి ష్కారం కాలేదని జిల్లాలకు వస్తే తక్షణ చర్యలు ఉంటాయన్నారు. మండల స్థాయిల్లో నిర్వహిస్తున్న ప్రజావాణికి తాను, జేసీ వారానికో మండలానికి వెళ్త న్నట్లు చెప్పారు. ఇందులో తూప్రాన్ ఆర్డీవో ఓజే మధు, ఎంపీడీవో చెన్నమనేని శ్రీనివాస్‌రావు, తహసీ ల్దారు గంగాధర్‌రావు పాల్గొన్నారు.

తూప్రాన్ ప్రజావాణిలో 17 ఫిర్యాదులు

- తూప్రాన్‌లోని సర్వేనంబర్ 545లో 1.09 ఎక రాల భూమిలో 15 గుంటలు తన పేరిట రావడంలే దని జనార్దన్‌రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు.
- అల్లాపూర్‌లో 5 ఎకరాల భూమికి ఎన్వోసీ ఇవ్వొద్దంటూ శ్రీనివాస్‌రావు విన్నవించారు.
- వెంకటాపూర్‌లో తమ భూమిలో అక్రమంగా రోడ్డును వేయడానికి సర్వే చేశారని పూల లీలా ఫిర్యాదు చేశారు.
- యావాపూర్‌లో రైల్వేలైను కోసం భూసేకరణకు పరిహారమివ్వాలని గ్రామస్థులు కోరారు.
- తూప్రాన్ సర్పంచు శివ్వమ్మ నిధుల దుర్విని యోగంపై రెండు నెలల క్రితం చెక్కు పవర్ రద్దు చేశారు. సర్పంచును తొలగించి, నిధులు రికవరీ చేయాలని ఉపసర్పంచు, వార్డు సభ్యులు కోరారు.
- తూప్రాన్‌లో ఇళ్ల కూల్చివేతలో మరణించిన గణేష్ కుటుంబానికి పరిహారం చెల్లించాలన్నారు.
- దాతర్‌పల్లి శివారులో ప్రభుత్వ భూమిని అక్ర మంగా పట్టా చేశారంటూ వెంకటరత్నాపూర్‌కు చెందిన ఇల్టం మల్లేశం ఫిర్యాదు చేశారు.

అధికారులకోసం కలెక్టరేట్ వద్దే పడిగాపులు



ఫిర్యాదులిచ్చేందుకు వచ్చిన ప్రజలు

మెదక్ రూరల్: ప్రజలకు దూరభారం తగ్గిం చాలని కలెక్టరేట్‌లో ప్రజావాణి నిలిపి వేసి మండల కేంద్రాల్లోనే నిర్వహిస్తున్నారు. ప్రతీ సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిసు న్నట్లు అధికారులు సూచించినా కలెక్టరేట్‌కు ఫిర్యాదుదారుల రాక తగ్గడం లేదు. సోమ వారం జిల్లా నలుమూలల నుంచి భారీగానే జిల్లా కలెక్టరేట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు వచ్చారు. మెదక్ మండలం మగ్దుంపూర్‌కు చెందిన మెట్టు యాదమ్మ కుమార్తె సుశీల వివాహం మూడు నెలల క్రితం జరిగింది. కల్యాణలక్ష్మి డబ్బులు రాకపోవ డంతో గతంలోనే కలెక్టరేట్‌లో దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పింది. డబ్బు ఇప్పించండంటూ మరోమారు ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్‌కు వచ్చారు. అల్లా దుర్గం మండలం గడిపెద్దాపూర్ గ్రామానికి చెందిన అంసమ్మ కుమార్తె చిట్టమ్మ కల్యాణలక్ష్మి కోసం వచ్చింది. వీటితో పాటు పలువురు ఫిర్యాదుదారులు భారీ సంఖ్యలోనే కలెక్టర్‌కు మొరపెట్టుకునేందుకు వచ్చారు. అధికారులంతా ఆయా మండలా లకు ప్రత్యేకాధికారులుగా వెళ్లడంతో పాటు కలెక్టర్, జేసీ ఏ జిల్లా స్థాయి అధికారి అందుబాటులో లేరు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కలెక్టరేట్‌కు వచ్చిన వారంతా పడిగాపులు కాస్తూనే ఉన్నారు.

గ్రామాల్లో కొరవడిన ప్రచారం

కలెక్టరేట్‌లో ప్రజావాణి నిలిపివేసి మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్న సమాచారం జిల్లాలోని చాలా మంది గ్రామీణ ప్రజలకు తెలియదు. గ్రామ స్థాయిలో ప్రచారం నిర్వహించి, కలెక్టరేట్‌లో ప్రజా వాణినిని నిలిపివేసినట్లు ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రచారం నిర్వహించి ఉంటే ఈ సమస్యలు వచ్చేవికావు.

మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించండి

కలెక్టర్ భారతిహోళికేరి

మెదక్అర్బన్: మొక్కలు నాటి పర్యావ రణాన్ని పరిరక్షించాలని కలెక్టర్ భారతిహోళికేరి పిలుపునిచ్చారు. హరితహారంలో భాగంగా సోమ వారం ఇండోర్ స్టేడియం ఆవరణలో విద్యార్థినులతో కలిసి మొక్కలను నాటారు. ఆమె మాట్లాడుతూ.. నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. హరిత హారంలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు.

భూ స్వాముల కబంధ హస్తాల్లో సీలింగ్ భూమి

- ప్రజావాణిలో జేసీకి ఫిర్యాదు చేసిన బంజారా సేవాసమాజ్ నాయకులు
- విధుల్లో నిర్లక్ష్యంపై తహసీల్దార్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన సురేష్‌బాబు



ప్రజావాణిలో మాట్లాడుతున్న జేసీ

వెల్దుర్తి: వెల్దుర్తి మండలం రామంతాపూర్ గ్రామంలో 23 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమి భూస్వాముల కబ్జాలో ఉందని బంజారా సేవాసమాజ్ నాయకులు జేసీకి ఫిర్యాదు చేశారు. రామంతాపూర్ పంచాయతీలోని తండాకు చెందిన వారు సోమవారం వెల్దుర్తిలో ప్రజావాణిలో జిల్లా జాయింట్ కలెక్టర్ సురేష్‌బాబుకు ఫిర్యాదు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా సమస్యల స్వీకరణ కోసం ఎంపీడీవో క్రిష్ణన్ ప్రజావాణి ఏర్పాటు చేయగా ఆకస్మి కంగా జేసీ పాల్గొన్నారు. రామంతాపూర్ తండాకు చెందిన జీవన్, శ్రీనివాస్‌నాయక్, నర్సింలునాయక్ గ్రామంలోని 63 ఎకరాల భూమి భూస్వాముల కబ్జాలో ఉందని లిఖిత పూర్వకంగా జేసీకి ఫిర్యాదు చేశారు. 1977లో గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి అనే భూస్వామి 63 ఎకరాలు సర్వే నంబర్ 159, 160, 161,162,163,164,169లో ప్రభుత్వ సీలింగ్ భూమిని ప్రభుత్వానికి సరెండర్ చేశారని, కొన్నేళ్ల అనంతరం రెవెన్యూ అధికారులు ఆర్వోఆర్ ప్రకారం సీలింగ్ భూమిని పట్టా భూమిగా మార్చి 1-బీ ఇచ్చారని తెలి పారు. ఈ భూములను 1-బీ ఆధారంగా ఇద్దరు భూ స్వాములు కబ్జాకు పాల్పడ్డారని రైతులు తెలిపారు. విచారణ జరిపి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని భూమిలేని నిరుపేదలకు పంచాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై పూర్తి విచారణ జరిపిస్తామని జేసీ గిరిజనులకు హామీ ఇచ్చారు. ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను సేకరించి ప్రభుత్వానికి ఈనెల 5 లోపు నివేదిక ఇవ్వాలని ఆదే శాలు జారీ చేస్తే నిర్లక్ష్యం వహించడమేమిటని తహ సీల్దార్ రాజేశ్వర్‌రావుపై జేసీ మండిపడ్డారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరైన గ్రామాల్లో ఇళ్ల నిర్మాణా నికి ప్రభుత్వ స్థలాలను గుర్తించారా? అని జేసీ ప్రశ్నిం చడంతో తమకెలాంటి సమాచారం లేదని తహసీల్దార్ తెలిపారు. హరితహారం కార్యక్రమాన్ని ప్రత్యేకాధికారి పాల్గొని చెట్లు నాటి వాటిని సంరక్షించేందుకు కృషి చేయాలని తెలిపారు. హరితహారంలో నిర్లక్ష్యం వహిం చిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. హరితహారం విజయవంతం కార్యక్రమంలో మెదక్ జిల్లా వెనుకబడి ఉందని ముందు వరుసలో వచ్చేం దుకు కృషి చేయాలని జేసీ సూచించారు. వెల్దుర్తి మండల కేంద్రంలో మెదక్‌కు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఓ వ్యాపారి ప్రభుత్వ స్థలంలో దుకాణ సము దాయాలను నిర్మిస్తున్నారని అధికారులకు ఎన్ని మార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించకుంటే వెయ్యి మందితో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని జేసీకి వారు ఫిర్యాదు చేశారు. సమస్య పరిష్కరిస్తామని, అలాగే వెల్దుర్తిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం పనులు త్వరలో పూర్తి చేసి వినియోగంలోకి తెచ్చేలా చూస్తామని జేసీ ఫిర్యాదుదారులకు తెలిపారు.

డ్రగ్ మాఫియాను బయటపెట్టాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచరణ్ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న రాంచరణ్ యాదవ్

అల్లాదుర్గం : డ్రగ్ కేసులో పెద్దలను వదిలి సామాన్య వ్యక్తులను బయట పెట్టిన ప్రభుత్వం డ్రగ్ మాఫియాను బయటకు లాగాలని, లేకుంటే బీజేపీ ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచరణ్ యాదవ్ హెచ్చరించారు. సోమవారం అల్లాదుర్గంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గడిచిన మూడేళ్లలో అత్యధికంగా పబ్బులకు అనుమతులిచ్చిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. డ్రగ్ కేసుల్లో అధికార పార్టీలకు చెందిన నేతలున్నట్లు ప్రచారం జరుగుతున్నా.. వారిపై ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు కాళ్ళ రాములు, బీజేవైఎం మండల అధ్యక్షులు అంజనేయులు, నాయకులు పూర్ణ చందర్, అంబర్‌సింగ్, కృష్ణ, సంపత్, రవి, తదితరులు పాల్గొన్నారు.

హరితహారాన్ని వేగవంతం చేయాలి

మరుగుదొడ్ల నిర్మాణానికి చివరిగడువు 3 : డీఆర్డీవో

అల్లాదుర్గం : హరితహారం కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి లక్ష్యాన్ని ఛేదించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, అల్లాదుర్గం మండల ప్రత్యేక అధికారి సీతారామారావు అధికారులను ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పారిశుధ్య నిర్వహణలో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి 3 వ తేదీచివరి గడువని ఆయన స్పష్టం చేశారు.

కళ్లూ, చెవులు లేని ప్రభుత్వమిది

•సీఎం అన్నింటా విఫల్యం : మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పట్లోళ్ల శశిధర్‌రెడ్డి

రామాయంపేట: టీఆర్ఎస్ ప్రభుత్వం కళ్లు, చెవులు లేనిదిగా మారిందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి విమర్శించారు. ఈ మూడేళ్లలో సీఎం కేసీఆర్ అన్నింటా వైఫల్యం చెందాడన్నారు. సోమవారం రామాయంపేట, చేగుంట మండలాల కార్యకర్తల సమావేశం ఐబీ గెస్ట్‌హౌజ్‌లో జరిగింది. ఆయన కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ నేటి నుంచి ప్రతి కార్యకర్త గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజాసమస్యలు తెలుసుకోవాల్సిందిగా కోరారు. రైతుల వద్దకు వెళ్లి రుణమాఫీ సక్రమంగా సాగిందా.. హరిజనుల వద్ద వెళ్లి మూడెకరాల భూమి ఇచ్చారా.. నిరుద్యోగ యువతను ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించిందా అన్న విషయాలపై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలన్నారు. అదేవిధంగా కేజీటు పీజీ ఉచిత విధ్య అమలు, ఇళ్లు లేని కుటుంబాలకు డబుల్ బెడ్రూంల నిర్మాణాలపైన ప్రజలను అడిగి తెలుసుకోవాల్సిందిగా సూచించారు. అయితే వీటిలో ఏఒక్కటీ ప్రభుత్వం అమలు చేయలేకపోయిందని దుయ్యబట్టారు.

'చలో సిరిసిల్ల' వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే అరెస్టు

• స్టేషన్‌కు తరలింపు • ఆందోళనకు దిగిన కాంగ్రెస్‌వాదులు

రామాయంపేట: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ పిలుపు మేరకు సిరిసిల్లకు వెళ్తున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ చైర్మన్ అమరసేనారెడ్డితో పాటు 20 మంది కాంగ్రెస్ వాదులను పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం రామాయంపేట నుంచి వాహనాల్లో తరలివెళ్తుండగా ఎస్ఐ నాగార్జునగౌడ్ సిబ్బందితో వెళ్లి అడ్డుకున్నారు. సభకు వెళ్లేందుకు అనుమతి లేదంటూ నిలపడంతో కొద్దిసేపు నేతలకు, పోలీసులకు వాగ్వాదం జరిగింది. అనంతరం శశిధర్‌రెడ్డితో పాటు నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించగా ఆందోళన చేపట్టారు. స్టేషన్ ముందే బైఠాయించి తీవ్ర నిరసన వెలిబుచ్చారు. ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తుందంటూ శశిధర్‌రెడ్డి ఆగ్రహావేశాలు వెళ్లగక్కారు.

కాంప్లెక్స్ @ కబ్జా!

- **వెల్దుర్తిలో రహదారి పక్కభూమి పరాధీనం**
- **డెయిరీ ఫాం పేరుతో షాపుల నిర్మాణం**
- **మాన్యువల్ సర్వేతో తేలని వివాదం**
- **డిజిటల్ సర్వే చేయాలంటున్న అధికారులు**
- **వివాదాస్పద భూమి విలువ రూ.లక్షల్లో**

ఆంధ్రజ్యోతి, మెదక్: రోడ్డు పక్కన ఉన్న భూముల విలువ రోజురోజుకు పెరుగుతూ ఉంటే.. అదే తరహాలో కబ్జాల పర్వం సాగుతోంది. సరైన రికార్డులు లేని భూములను గుర్తించి కొందరు యథేచ్చగా నిర్మాణాలు చేపడుతున్నారు. వీటిపై స్థానికులు ఫిర్యాదు చేస్తున్నా అధికారులు మాత్రం విచారణ పేరుతో ఏళ్ల తరబడి కాలయాపన చేస్తున్నారు. ఇదే తరహాలో వెల్దుర్తిలో రూ.లక్షల విలువ చేసే భూమి అన్యాక్రాంతమవుతోంది. ఏకంగా పానాది జాగను మాయం చేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారని ఆరోపణలొస్తున్నా అధికారులు సర్వే పేరుతో కాలం వెళ్లదీస్తున్నారు.

డెయిరీ ఫాం పేరుతో దుకాణ సముదాయం

మండల కేంద్రమైన వెల్దుర్తిలో మెదక్-వెల్దుర్తి రహదారిలో సర్వే నంబర్ 2332లో 2.39 ఎకరాల పట్టా భూమి ఉంది. దీన్ని 2003లో వెల్దుర్తికి చెందిన ఓ వ్యాపారి కొన్నాడు. సర్వే 2332లో డెయిరీ ఫాం నిర్మాణం పేరుతో అనుమతులు తీసుకున్నాడు. కానీ ఆ నంబర్‌లో కాకుండా రోడ్డుకు అవతల వైపున 18 దుకాణాలతో సముదాయం నిర్మిస్తున్నాడు. నిర్మాణమూ పూర్తి కావస్తోంది. భూమి ఉన్న వైపు కాకుండా రోడ్డుకు మరో వైపున నిర్మిస్తుండడం వివాదాస్పదంగా మారింది. అక్రమ నిర్మాణాలను నిలిపివేసి స్థలాన్ని కాపాడాలంటూ కొన్నేళ్లుగా స్థానికులు పంచాయతీ ఈవో నుంచి కలెక్టర్ దాకా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుచేసిన ప్రతిసారి అధికారులు రావడం.. కొలతలు వేస్తున్నారే తప్ప సమగ్ర నివేదిక మాత్రం ఉన్నతాధి కారులకివ్వడం లేదు. దుకాణాలు నిర్మిస్తున్న చోట ప్రస్తుతం గజం రూ.10 వేలకు పైగా ఉంది. అంటే సుమారు 500 గజాలకు పైగా స్థలాన్ని లెక్కలోకి తీసుకుంటే కనిష్టంగా రూ.50 లక్షలకు పైమాటే.

ఇవిగో ఉదాహరణలు

ప్రస్తుతం దుకాణ సముదాయం నిర్మిస్తున్న స్థలం పానాదిగా స్థానికులు చెబుతున్నారు. ఎగువన ఉన్న దేవుని చెరువు నుంచి వచ్చే నీరు కింది పొలాలకు పారేందుకు కాల్వ ఉండేది. (ఇది రికార్డుల్లో లేదు). ఆ కాల్వ ద్వారానే 60 ఎకరాలకుపైగా దిగువనున్న పొలాలకు నీరందేదని స్థానికులు చెబుతున్నారు. రెండేళ్ల క్రితం వరకు కాల్వ ఉండేదని అంటున్నారు. ప్రస్తుతం ఆ కాల్వ ఆనవాళ్లు కూడా లేకుండా పూడ్చేశారు. అదీకాక రోడ్డు మూడు మీటర్ల మేర సెట్ బ్యాక్ వదిలి నిర్మాణాలు చేపట్టాలి. ఇక్కడ మాత్రం సెట్ బ్యాక్ వదలకుండానే నిర్మిస్తున్నా పట్టించుకోవడం లేదు. సదరు వ్యాపారి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు పత్రాలు చూపుతున్నారే తప్ప రెవెన్యూ రికార్డుల్లో గాని సర్వే అథారిటీ నుంచి గాని ఎలాంటి పత్రాలు సమర్పించకపోవడం గమనార్హం. 2016లో భూ కొలతలు, రికార్డుల శాఖ చేసిన సర్వే ప్రకారం ఆ వ్యాపారి దుకాణ సముదాయం తనకు సంబంధించిన స్థలంలో కాకుండా మరో చోట నిర్మిస్తున్నట్లు తేలింది.

అధికారుల తీరుపైనా అనుమానాలు

దుకాణ సముదాయ నిర్మాణంపై అధికారులు వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది. డెయిరీ ఫాం నిర్మాణం పేరుతో షాపులు నిర్మిస్తున్నాడని పలువురు అధికారులకు ఫిర్యాదు చేయగా వెల్దుర్తి ఈవో సదరు వ్యాపారికి నోటీసు జారీ చేశారు. డెయిరీ ఫాంకు నిర్దేశించిన మేర కాకుండా విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నా చర్యలు తీసుకోవడం లేదు. సెట్ బ్యాక్ వదల్లేదని, భూ వినియోగ ధ్రువపత్రం సమర్పించలేదని, సర్వే సర్టిఫైడ్ కాపీ ఇవ్వలేదని ఈవో నోటీసుల్లో పేర్కొన్నారు. నోటీసుకు వ్యాపారి ఇప్పటిదాకా సమాధానం ఇవ్వకున్నా ఎలాంటి చర్య తీసుకున్న దాఖలాలు లేవు. పట్టా భూమా? లేక రోడ్డు స్థలమా? అన్నది నిర్ధారణ కానందున తాము చర్యలు తీసుకోవడం లేదని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఏడీ సర్వేయర్ సమర్పించే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని అంటున్నారు. ఈ విషయంపై ఏడీ సర్వేయర్ గంగయ్యను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా మ్యానువల్ సర్వేతో భూముల లెక్కలు తేలడం లేదని, అందుకే నివేదిక ఇవ్వడంలో జాప్యం జరుగుతోందని తెలిపారు. డిజిటల్ సర్వే చేయాలని ఉన్నతాధికారులకు లేఖ రాశామన్నారు.



దుకాణ సముదాయం నిర్మిస్తున్న స్థలంలో గతంలో ఉన్న కాలువ (ఫైల్)

ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ సెంటర్ల కార్మికుల సమ్మె

- **జిల్లా అంతా నిలిచిపోయిన మరమ్మతులు**
- **క్రమబద్ధీకరించాలంటూ ఆందోళన బాట**

మెదక్ రూరల్: ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మికులు మెరుపు సమ్మెకు దిగారు. తమను క్రమబద్ధీకరించి పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ జిల్లా అంతటా నిరసన బాట పట్టారు. జిల్లాలోని 5 ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్‌సెంటర్లలో మరమ్మతులు నిలిచిపోయాయి. మరమ్మతు కేంద్రాలు మెదక్, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట, పాపన్నపేట కేంద్రాల్లో 160 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరంతా 28 ఏళ్లుగా ట్రాన్స్‌ఫార్మర్ కేంద్రాల్లోనే ప్రైవేటు కాంట్రాక్ట్ ఆధ్వర్యంలో పనులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఇటీవలే కాంట్రాక్ట్ విభాగాల్లో పనిచేస్తున్న కొంతమందిని క్రమబద్ధీకరిస్తూ ఉద్యోగాల్లో చేర్చుకున్నారు. అందులో మరమ్మతు కేంద్రాల్లోని కాంట్రాక్ట్ కార్మికులను చేర్చలేదు. దీంతో తమకు ప్రభుత్వం అన్యాయం చేసిందంటూ నిరసన బాటపట్టారు.



సమ్మె చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు

తమను కూడా క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన బాట పట్టారు.

వివిధ గ్రామాల నుంచి వచ్చిన ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయకపోవడంతో ఎక్కడికక్కడ ఆగిపోయాయి. అందుబాటులో ఉన్న కొన్నింటిని మార్చి ఇచ్చినా చాలా వరకు మరమ్మతులు లేకపోవడంతో నిలిపివేశారు. వాహనాల్లో వచ్చిన రైతులు తీసుకొచ్చిన ట్రాన్స్‌ఫార్మర్లను కేంద్రాల్లోనే ఉంచేసి వెళ్లిపోయారు.

'డిమాండ్ పరిష్కరించే వరకు ఆందోళన'

సమస్య పరిష్కరించేదాక సమ్మె చేస్తామని మరమ్మతు కేంద్రంలో పనిచేస్తున్న వెంకటేశ్, రాజు, యేసు, మల్లేషం, నర్సింలు డిమాండ్ చేశారు.

ఈ-పాస్ అయ్యేనా?

- **గ్రామాల్లో బిగించని యంత్రాలు**
- **ఈ నెల నుంచే అమలవుతుందంటున్న యంత్రాంగం**
- **ఆందోళన వీడని హమాలీలు**
- **నేటికీ రేషన్ షాపుల్లోకి చేరని బియ్యం**

మెదక్ రూరల్: ఈ-పాస్ విధానంలోనే రేషన్ బియ్యం అందజేస్తామంటున్న అధికార యంత్రాంగం.. ఇప్పటివరకు ఈ-పాస్ యంత్రాల బిగింపు ప్రారంభమే కాలేదు. మరోవైపు సమస్యలు తీర్చే వరకు ఆందోళన వీడమంటున్నారు హమాలీలు. అధికారులేమో ఈనెల నుంచి ఈ-పాస్ విధానంలోనే రేషన్ సరుకులు అందజేస్తామని స్పష్టం చేస్తున్నారు. ఇన్నింటిని దాటి ఈ-పాస్ అయ్యేనా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ఆగస్టు నుంచి ఈ-పాస్ ద్వారా రేషన్ అందజేయాలన్న ఉద్దేశంతో మూడు రోజుల క్రితం జిల్లాలోని అన్ని రేషన్ డీలర్లకు యంత్రాలను అందజేశారు. జిల్లాలో ఏడుగురికి ఈ-పాస్‌లపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారి ద్వారా రేషన్ పంపిణీ చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలో 520 రేషన్ దుకాణాలు, 2 లక్షల 7,643 రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రతి నెలా 3,874.028 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. ప్రతి నెలా ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి బియ్యం స్టేజ్-2 పాయింట్లకు సరఫరా చేస్తారు. జిల్లాలో 7 ఎంఎల్ఎస్ పాయింట్లకు రేషన్ సరఫరా అవుతుంది. అక్కడి నుంచి ఆయా గ్రామ, పట్టణాల్లోని రేషన్ డీలర్లకు సరఫరా చేస్తారు. ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద పనిచేస్తున్న హమాలీలు ధర్నాలో ఉన్నారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు విధుల్లో చేరబోమంటూ భీష్మించుకు కూర్చున్నారు. స్టేజ్-1 నుంచి వచ్చిన బియ్యం ఎంఎల్ ఎస్ పాయింట్లలో నిల్వచేసి వెళ్తున్నారు. హమాలీలు నిరసనలో ఉండడంతో బియ్యం ఇక్కడే ఆగిపోయాయి.

'ఈ- పాస్' బిగించనేలేదు

జిల్లాలోని అన్ని రేషన్ షాపులకు ఈ-పాస్ యంత్రాలు చేరినా వాటి బిగింపు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు. ఆగస్టు 1 నుంచి ఈ-పాస్ ద్వారా బియ్యాన్ని అందించాలని అధికారులు ఆదేశిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఇప్పట్లో ఈ-పాస్ ద్వారా బియ్యం పంపిణీ జరిగేలా కనిపించడం లేదు.



ఈ-పాస్ యంత్రాలను తీసుకెళ్తున్న రేషన్ డీలర్లు

అన్ని సమస్యలు పరిష్కరిస్తాం

- డీఎస్‌వో నిర్మల

జిల్లాలో ఈ-పాస్ యంత్రాలతోనే రేషన్ సరుకులు అందజేస్తాం. జిల్లాలో రేషన్ డీలర్లందరూ డీడీలు తీసి సిద్ధంగా ఉన్నారు. హమాలీల సమస్య పరిష్కరించి బియ్యాన్ని రేషన్ షాపులకు అందజేస్తాం. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఈ నెలలోనే ఎట్టి పరిస్థితుల్లో ఈ-పాస్ ద్వారా బియ్యం సరఫరా జరుగుతుంది.

సినిమాలు

మెదక్
సినీమ్యాక్స్ — ఫిదా
గంగినేని — గౌతమ్‌నంద
సాగర్ — వాసుకి

పెద్దశంకరంపేట
లక్ష్మి — బాహుబలి-2

నర్సాపూర్
సాయి — ఫిదా
శ్రీనివాస — గౌతమ్‌నంద

తూప్రాన్
వేంకటేశ్వర — గౌతమ్‌నంద

రామాయంపేట
సంతోష్ — గౌతమ్‌నంద
సాయిరామ్ — ఫిదా

డ్వాక్రా సంఘాలకు రూ.1.20 కోట్ల రుణాలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏపీఎం సాయిలు

రేగోడు : డ్వాగ్రా గ్రూపు మహిళలకు బ్యాంక్ లింకేజీ కింద రూ.1.20 కోట్ల రుణాలను ఒకే నెలలో ఇప్పించామని ఏపీఎం సాయిలు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ శ్రీనిధి కింద రూ.1.55 కోట్ల రుణాలు ఇవ్వాల్సి ఉండా రూ.31 లక్షలు ఇప్పించామని ఈ నిధులతో ఉపాధి పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాములు, కిష్టయ్య, అనుసుయ్య, శ్రీకాంత్‌గౌడ్ ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

• డీఎఫ్‌వో పద్మజారాణి

పెద్దశంకరంపేట : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని దాని కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని మెదక్ డీఎఫ్‌వో పద్మజారాణి అన్నారు. సోమవారం పేటలో బాలికల ప్రాథమిక పాఠశాలలో విత్తనబంతుల తయారీ కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఆమెవెంట ఎంపీడీవో హరిసింగ్, అటవీశాఖ రేంజ్‌అధికారి దేవీలాల్, సెక్షన్ ఆఫీసర్ వెంకటరాములు, ప్రధానోపాధ్యాయులు కేవీ రవీందర్ తదితరులు ఉన్నారు.

అదేపనిగా తోడేస్తున్నారు..!



సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు

రామాయంపేట: ఇదివరకేమో కరెంటు కావాలని కొట్లాట.. ఇపుడేమో నిరంతర సరఫరా వద్దంటూ నిరసన, విన్నపాలు. 24గంటల కరెంటుతో బోర్లు అడుగంటుతున్నాయన్న ఆవేదన. పాతాళంలో నీళ్ల కాపాడుకునే దారిలేక.. వ్యవసాయానికి 9గంటలే విద్యుత్తు సరఫరా చేయాలంటూ సోమవారంనాటి మెదక్‌జిల్లా రామాయంపేటమండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్య ఇది. దీనిలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి విస్తుపోతూ.. ఇదేంటి టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినహామీ నిలబెట్టుకుంటోందంటూ చెప్పుకొచ్చారు. రాష్ట్రంలోనే ప్రయోగాత్మకంగా చేపట్టిన నిరంతర సరఫరాను మార్చలేమన్నారు. రైతుల్లో చైతన్యం తెచ్చి బోర్ల వాడకం తగ్గించేలా చూడాలంటూ సమాధానమిచ్చారు.

సమాచార హక్కుచట్టం కమిషనర్‌కు ఫిర్యాదు



నాయికోటి భాస్కర్

టేక్మాల్: టేక్మాల్‌మండలంలో ప్రభుత్వభూముల్లో నిర్మిస్తున్న సోలార్ ప్లాంట్ల విషయమై సమాచారహక్కు చట్టం ద్వారా తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా రెవెన్యూశాఖ అధికారులు స్పందించకపోవడంతో సమాచార హక్కుచట్టం కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు నవ్యభారతి యువజనసంఘ అధ్యక్షుడు నాయికోటి భాస్కర్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌ను, డిప్యూటీ తహసీల్దార్లను అడుగగా ఆర్డీవో కార్యాలయంలో సర్వే నివేదికలు ఉన్నాయంటూ పొంతనలేని సమాధానాలు చెప్తు న్నారన్నారు. ఎక్లాస్‌పురం గ్రామ శివారులోని ఎర్రకుంటతో పాటు అసైన్డ్ భూములలో చేస్తున్న పనులను తక్షణమే నిలిపివేయాలని సమాచార హక్కుచట్టం కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

పురుగుల నుంచి కాపాడాలి : ఏవో నవీన్‌కుమార్

రేగోడు : పత్తిలో రసం పీల్చే పురుగులు గులాబిరంగు పురుగులు ఆశిస్తాయని వాటిని రైతులు గుర్తించి మందులు వేసుకోవాలని రేగోడు వ్యవయాధికారి నవీన్‌కుమార్ సోమవారం తెలిపారు. రసం పీల్చే పురుగుల నివారణకు స్ప్రే మందులు వాడుకోవాలని తెలిపారు. రైతులు పత్తి పంట సంరక్షణకు వ్యవసాయాధికారుల నుండి సూచనలు, సలహాలు తీసుకోవాలన్నారు. పంటకు ఆశించే పురుగుల ను రైతులు పసిగట్టి తెలిపితే ఏ మందులు వాడాలో తెలియజేస్తామని అన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాల

దరఖాస్తులకు ఆహ్వానం

• ఆగస్టు 15 వరకు గడువు పెంపు • ఎస్సీ కార్పొరేషన్ అధికారి దేవయ్య

మెదక్: జిల్లాలోని షెడ్యూల్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు షెడ్యూల్ కులాల సేవా సహకార సంఘం రుణాలను అందిస్తుందని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి దేవయ్య ఓ ప్రకటనలో తెలిపారు. 2017-18 జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘ వార్షిక ప్రణాళిక ప్రకారం 1306 మంది 21 సంవత్సరాలు నిండి 50 సంవత్సరాల లోపు కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులకు రూ. 3739.65 లక్షల రూపాయల అంచనా వ్యయంతో బ్యాంకురుణాలు ఇప్పించడానికి లక్ష్యాన్ని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా ఒక్కో అభ్యర్థికి రూ. లక్ష వరకు 80 శాతం, రూ. 2 లక్షలకు 70 శాతం, ఆపైన రూ. 10 లక్షలకు 60 శాతం లేదా రూ. 5 లక్షల సబ్సిడీ విడుదల చేస్తామని పేర్కొన్నారు. సాగు నీటి పారుదల పథకాల కింద వంద శాతం సబ్సిడీ నిధులతో రెండెకరాల భూమి విస్తీర్ణం ఆపై షెడ్యూల్ కులాలకు చెందిన 21 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వయస్సు గల ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకం కింద భూములు పొందిన రైతులకు బోర్‌వెల్, పంప్‌సెట్ వేసుకున్న వారికి సబ్ మర్సబుల్ పంప్‌సెట్, విద్యుతీకరణ, బ్యాంకులకు సంబంధం లేకుండా నేరుగా మంజూరీ చేయనున్నట్లు తెలిపారు. స్వయం ఉపాధి పథకాలకు వ్యవసాయ ఆధారిత పథకాలకు అర్హుల కుటుంబ వార్షికాదాయం, గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర, పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షలు లోబడి ఉండాలని తెలిపారు. ఐదు సంవత్సరాల్లో ఎస్సీ కార్పొరేషన్ నుంచి లబ్ధి పొందిన కుటుంబాల వారు అనర్హులని పేర్కొన్నారు. పథకాల మంజూరీకి లబ్ధిదారులు బయోడేటాతో ఆన్‌లైన్‌లో ఆగస్టు 15లోపు కుల, ఆదాయ, నివాస, ఆధార్‌కార్డు, భూమి తదితర ధృవపత్రాలతో గ్రామీణులు ఎంపీపీ కార్యాలయం, పట్టణ వాసులు మున్సిపల్ కమిషనర్‌కు దరఖాస్తులు సమర్పించాల్సిందిగా కోరారు.

ఎంఈవో నరేష్ సస్పెన్షన్ ఎత్తివేయాలి : టీఎస్‌యూటీఎఫ్

మెదక్: ముందస్తు నోటీసు, విచారణ జరపకుండా ఏకపక్షంగా మెదక్ మండల విద్యాధికారి నరేష్‌ను విధుల నుంచి తొలగించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు వాపోయారు. సోమవారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశానికి హాజరైన సందర్భంగా మాట్లాడుతూ మెదక్ ఎంఈవోను శుక్లాల్‌పేట ఉపాధ్యాయుడు విధులకు హాజరుకావడంలేదనే విషయాన్ని ఉన్నతాధికారులకు విన్నవించడంలో నిర్లక్ష్యం వహించారనే కారణంలో పది నెలల తర్వాత సస్పెండ్ చేయడం పలు అనుమానాలకు దారితీస్తోందన్నారు. ఒకవేళ ఎంఈవోపై చర్యలు తీసుకోదలిస్తే పది నెలలుగా ఎందుకు చర్యలు చేపట్టలేదని ఆయన ప్రశ్నించారు. ఉత్తర్వులు కూడా ఆర్‌జేడీ ద్వారా పంపడం వెనక రహస్యమేంటని ప్రశ్నించారు. ఒక చిన్న విషయానికి ఎంఈవోను సస్పెండ్ చేయడం సరికాదని, వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు సుధర్శన్, కవిత, కోశాదికారి నాచారం శేఖర్, ఆడిట్ కన్వీనర్ సుధాకర్, కార్యదర్శులు రవీందర్‌రెడ్డి, భూషణం, రాందాస్, అజయ్, గణేష్, ఏసు, ఫయాజ్, బీంలా పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ వైఖరిపై సాధన సమితి నిరసన



నిరసన తెలియజేస్తున్న సాధన సమితి నాయకులు

అల్లాదుర్గం : నూతన నియోజక వర్గాల ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై అల్లాదుర్గం అసెంబ్లీ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సాధన సమితి అధ్యక్షుడు కంచరి బ్రహ్మం మాట్లాడుతూ నూతన నియోజకవర్గాల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడమే కాకుండా, ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోకుండా పార్లమెంట్ సమావేశంలో నూతన నియోజక ఏర్పాటుపై బిల్లు పెట్టకపోవటం శోచనీయమన్నారు. ఈ విషయంలో బీజేపీ రాష్ట్ర నాయకత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు కె.కిషన్‌గౌడ్, ఆయా పార్టీల నాయకులు నక్కఆశయ్య, రజనీకాంత్‌రెడ్డి, మధుసూదన్, జోగినాథ్‌గౌడ్, ముసాకరీముల్లా, ప్రభు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

పెద్దశంకరంపేట : రేషన్‌డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పెద్దశంకరంపేటలో మండలి రేషన్ డీలర్లు సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు భాస్కర్, పండరి, కిష్టయ్య, రమేష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న రేషన్ డీలర్లు

అల్లాదుర్గంలో సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

• 'ప్రజావాణి'లో డీఆర్డీవో సీతారామారావుకు వినతి



డీఆర్డీవో సీతారామారావుకు వినతి పత్రాన్ని అందజేస్తున్న స్థానికులు

అల్లాదుర్గం : అల్లాదుర్గంలో సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతు గ్రామస్తులు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డీవో సీతారామారావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లాదుర్గంలో ఈ కార్యాలయం ఏర్పాటు చేస్తే మండల ప్రజలకే కాకుండా రేగోడ్, పెద్దశంకరంపేట, టేక్మాల్ తదితర మండలాల ప్రజలకు ఎంతో దోహదపడుతుందని వారు వివరించారు. .ఈ కార్యక్రమంలో డీఆర్డీవో సీతారామారావు, తహసీల్దార్ అమీనోద్దీన్, ఎస్ఐ మహ్మద్‌గౌస్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేగోడులో

రేగోడు : ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా వాణికి రెండు దరకాస్తులు వచ్చాయని తహసీల్దార్ ఆర్పీ సింగ్ తెలిపారు. ఈ ప్రజావాణికి మెదక్ డీపీవో హనూక్ హాజరై దరకాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బస్వనప్ప, ఏపీఎం సాయిలు, ఏవో నవీన్‌కుమార్, ఈవోపీఆర్డీ బస్సీలాల్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ రమేష్ తదితరులు ఉన్నారు.

పెద్దశంకరంపేటలో

పెద్దశంకరంపేట : సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని మెదక్ డీఎఫ్‌వో, మండలి ప్రత్యేక అధికారి పద్మజారాణి అన్నారు. సోమవారం పేట స్త్రీ శక్తి భవనంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించేందుకు మండలస్థాయిలో ప్రజావాణి చేపడుతున్నామన్నారు. మూడు దరఖాస్తులు వచ్చాయని సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పద్మారావు, ఎంపీడీవో హరిసింగ్, ఎంఈవో పోచయ్య, ఏపీవో మహిపాల్‌రెడ్డి, ఏపీఎం గోపాల్ పాల్గొన్నారు.

టేక్మాల్‌లో

టేక్మాల్: టేక్మాల్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి, మెదక్ ఆర్డీవో నగేష్ హాజరయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ సందర్భంగా ప్రజావాణికి నాలుగు దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముజ్‌ఫర్‌హుస్సేన్, ఎంపీడీవో విష్ణువర్ధన్, ఎంఈవో నర్సింలు, ఏపీఎం నాగరాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సక్కుబాయితో పాటు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

• ఏబీవీపీ కార్యదర్శి పృధ్వీ



ఏబీవీపీ సభ్యత్వాలను నమోదు చేస్తున్న దృశ్యం

మెదక్ అర్బన్: విద్యుర్థుల సమస్యలను పరిష్కరించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నగర కార్యదర్శి పృధ్వీ ఆరోపించారు. సోమవారం స్థానిక మహిళా ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో ఏబీవీపీ మెదక్‌శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబీవీపీ కళాశాల క్యాంపస్‌లో కులాల, మతాల పేరుతో విద్యార్థులను విడదీయడానికి కొంతమంది ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం నెరవేర్చకుండా దాటవేసే ప్రయత్నం చేస్తుందన్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు విద్యార్థుల సమస్యలపై స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్, శ్రీనివాస్‌గౌడ్, పాల్, ప్రణీత్, మల్లేశ్వరి, మాధవి, నవీన్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

కరాటేలో మెదక్ విద్యార్థుల ప్రతిభ



సాధించిన బెల్టులు, పతకాలతో విద్యార్థులు

మెదక్ అర్బన్: ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ కరాటే పోటీల్లో మెదక్‌విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. జులై 29,30 తేదీలో కోల్‌కతాలోని నేతాజీ ఇండోర్ స్టేడియంలో మూడో ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొన్న కరాటే టీం పలు పతకాలు, సర్టిఫికెట్లను సాధించినట్లు కరాటే మాస్టర్ నగేష్ తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనభర్చిన విద్యార్థులను కరాటే మాస్టర్లు రియాజ్, నవీన్ అభినందించారు.

తూకం ధాన్యంలో నుంచి 20 బస్తాలు మాయం



బాధితులు

మెదక్ రూరల్: యాసంగి ధాన్యం తూకంలో 20 బస్తాలు మాయం చేశారని కొల్చారం మండల కేంద్రానికి చెందిన కొత్త శేఖర్, వెంకట్లు ఆరోపించారు.సోమవారం జిల్లా సివిల్‌సప్లయి అధికారి రేవత్‌కు ధాన్యం డబ్బు లు తక్కువ వచ్చిన విషయంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ఒకేలోడ్‌లో వెళ్లిన తమ దాన్యంలో నుంచి పదిబస్తాల చొప్పున 20బస్తాల డబ్బులు తగ్గిస్తూ ఖాతాల్లో డబ్బులు వేశారని పేర్కొ న్నారు. శేఖర్ 57 బస్తాలు తూకం చేయగా 47 బస్తాల డబ్బులే వచ్చాయి. అలాగే వెంకట్ 65 బస్తాలు తూకం చేయగా 54 బస్తాల డబ్బులే వచ్చినట్లు పేర్కొన్నారు. లోడ్‌లో తక్కువ వస్తే అందరి రైతుల నుంచి తగ్గించాలే కానీ కేవలం తమవి మాత్రమే తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా బస్తాల డబ్బును ఇప్పించాలని కోరారు.

36మాసాల్లో అభివృద్ధి చేసి చూపాం

• ఐకేపీ గ్రూపు మహిళా రుణం పెంపు

• ఇక ఇంటింటికీ నీళ్లు అందుతాయి

• డిప్యూటీస్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి



మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఉప సభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట: అరవైఏళ్ల కాంగ్రెస్ పాలనలో చేతకానివి మేము చేస్తున్నాం. ఇంతటి అభివృద్ధి మూడేళ్లలోనే చేసి చూపాం. ఇంకా భవిష్యత్తులో ప్రజా అవసరాలకు అనుగుణంగా పనులు చేస్తూ.. హామీలన్నీ నెరవేరుస్తామన్నారు డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి. సోమవారం నాడామె రామాయంపేట, నిజాంపేట మండలాల్లో పర్యటించి అభివృద్ధి పనులను చేపట్టారు. మొదట చల్మెడ, అక్కన్నపేట గ్రామ సమీపంలో రోడకిరుపక్కలా మొక్కలను నాటారు. పట్టణంలో ఐకేపీ భవనాన్ని ప్రారంభించారు. దర్గాలో పూజలు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మరికొద్ది నెలల్లో ఇంటింటికి తాగునీరు అందిస్తూ ఆడపడుచుల కష్టాలు దూరం చేస్తామన్నారు.

మిషన్ భగీరథ, కాకతీయ పనులు వేగవంతం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే 94 చెరువుల మరమ్మతులు చేపట్టినట్లు.. ఇపుడు మూడోఫేజ్ కింద 30చెరువుల పనులు జరుగుతున్నాయన్నారు. ఆమె వెంట ఎంపీపీ, జడ్పీటీసీ విజయలక్ష్మిలు, ఏఎంసీ, ఆత్మకమిటీ ఛైర్మన్‌లు గంగా నరేందర్, రమేష్‌రెడ్డి, జితేందర్‌గౌడ్, పుట్టి యాదగిరి ఉన్నారు.

బోర్లు అడుగంటుతున్నాయి

రామాయంపేట: వ్యవసాయ బోర్లు అడుగంటుతున్నాయి. మాకొద్దూ 24గంటల కరెంటు. పాత పద్ధతే కొనసాగించాలి. అపుడే పొలాలకు నీరు పారించే అవకాశముంది. ప్రస్తుత వర్షాకాలంలో అంతంత మాత్రంగానే వర్షాలు కురుస్తున్నాయి. అందువల్ల 9గంటల కరెంటే సరఫరా ఇవ్వాలంటూ సోమవారం నాటి మండల సర్వసభ్య సమావేశంలో రైతులు, ప్రజల పక్షాన ప్రజాప్రతినిధులు సభదృష్టికి తెచ్చారు. మొదట డి.ధర్మారం ఎంపీటీసీ పెండేలస్వామి ఈ విషయాన్ని లేవనెత్తగా మెజార్టీ సభ్యులు ఆయనకు వంతు పాడారు. బోర్లలో నీరు కాపాడేందుకే కరెంటు తగ్గించాలని ముక్తకంఠంతో విన్నవించగా.. ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి స్పందిస్తూ రైతుల శ్రేయస్సు కోరి ముఖ్యమంత్రి ఈ సాహసోపేత నిర్ణయం తీసుకున్నారు. అది మెదక్ జిల్లాలోనే రాష్ట్రానికి ఆదర్శంగా 24గంటల సరఫరా చేయాలని విద్యుత్తుశాఖను ఆదేశించారు. అయితే ఆ పద్ధతి మార్చలేం. టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చుతుందంటూ చెప్పుకొచ్చారు. బాధ్యతతో పనిచేయాలని సమావేశంలో ఆమె మాట్లాడుతూ అధికారులకు చురక అంటించారు. నిజాంపేటలో రోడ్డువెడల్పులో భాగంగా కరెంటుపనులు పునరుద్ధరించాలని ట్రాన్స్‌కోశాఖను ఆదేశించారు. సిద్దిపేట - మెదక్ రూట్లోని నాలుగు లైన్ల రోడ్ల పనుల్లో అలక్ష్యం కాకూడదని ఆర్అండ్‌బీ శాఖకు సూచించారు. దీనిలో ఎంపీపీ పుట్టి విజయలక్ష్మి, వైస్ ఛైర్మన్ జితేందర్‌గౌడ్, రెండు మండలాల ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

'ప్రజావాణి'కి 30 దరఖాస్తులు

మెదక్ అర్బన్: ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణికి దరఖాస్తులు పెరుగుతున్నాయి. గతవారం 22 మంది దరఖాస్తు చేసుకోగా సోమవారం 30 మంది వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. వీటన్నింటిని వారంరోజుల్లోగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తహసీల్దార్ యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఏవో పరశురాం తదితరులు ఉన్నారు.

చిన్నశంకరంపేటలో

చిన్నశంకరంపేట: ప్రజావాణి కార్యక్రమానికి స్పందన కరువైంది. ప్రతి సోమవారం ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదు చేసుకోవడానికి ప్రజావాణిని ప్రవేశపెట్టారు. మండలాల వారీగా ప్రజావాణి నిర్వహించాలని జిల్లా అధికారుల ఆదేశానుసారంగా గత సోమవారం నుంచి మండల కార్యాలయంలోనే ప్రజావాణి నిర్వహిస్తున్నారు. అధికారుల ఆలోచన బాగున్నప్పటికీ ప్రచారం లేకపోవడంతో మండలస్థాయిలో నిర్వహించే ప్రజావాణికి స్పందన కరువైందని చెప్పవచ్చు. నాలుగు దరఖాస్తులు మాత్రమే రావడం గమనార్హం.

హవేళీఘణపూర్‌లో

హవేళీఘణపూర్: హవేళీఘణపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒక దరఖాస్తు వచ్చింది. మండల కేంద్రంలోని పారాబాయిల్డ్ రైస్‌మిల్లు నుంచే వచ్చే బూడిద, పొగవ్యర్థాల నుంచి దుర్వాసన వస్తుందని గ్రామ ప్రజలను కాపాడాలని గ్రామానికి చెందిన ఎండీ పాషాబాయి, కృష్ణ, ఓంకార్, శ్రీనివాస్, రవి తహసీల్దార్ సత్యనారాయణకు దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జూనియర్ అసిస్టెంట్ మారుతి, వ్యవసాయాధికారిణి నాగమాధురి, వెటర్నరీ డాక్టర్ లక్ష్మణ్, ఆరోగ్య మిత్ర వినోద, డిప్యూటీ తహసీల్దార్ సారాబాయి తదితరుల పాల్గొన్నారు.



దరఖాస్తును స్వీకరిస్తున్న తహసీల్దార్ యాదగిరి

హరితహారంలో యువత ముందుండాలి

డీవైఎఫ్‌వో, డీఆర్వో రామానుజాచార్య

చిన్నశంకరంపేట: యువజన సంఘాలు హరితహారంలో భాగస్తులు కావాలని డీవైఎఫ్‌వో, డీఆర్వో రామానుజాచార్య అన్నారు. సోమవారం మండలకేంద్రంలో క్రీడా హరితహార కార్యక్రమం అమర వీరుల స్థూపం వద్ద జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయుల ద్వారా నాలుగువేల మొక్కలను నాటనున్నట్లు తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని రక్షించే బాధ్యత సైతం ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సహదేవ్, ఎంపీడీవో బాల, ఏపీవో ఈశ్వరమ్మ, ఏఈలు నిఖిల, రాజేష్, వ్యాయామ ఉపాధ్యాయులు మహిపాల్, భూపాల్‌రెడ్డి, వినోద్ కుమార్, నాగరాజు, ఎల్లవ్వ, మంజుల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా విద్యార్థులు పాల్గొన్నారు.

నాటిన మొక్కను కాపాడాలి

• డీఈవో సరోజినీదేవి

మెదక్ అర్బన్: ప్రతీ విద్యార్థి ఒక్కో మొక్క నాటి వాటిని సంరక్షించాలని డీఈవో సరోజినీదేవి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక జీకేఆర్ గార్డెన్‌లో టీజీవీపీ 5వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు డీఈవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారకా చారిటబుల్ సొసైటీ ఛైర్మన్ మ్యాడం బాలకృష్ణ, టీజీవీపీ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి, మెదక్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'కేసీఆర్ ఆశీర్వాదమే ఉద్యోగ భద్రత'

• రాష్ట్ర అధ్యక్షుడు బండారు భాస్కర్

చిన్నశంకరంపేట: కేసీఆర్ ఆశీర్వాదమే ఉద్యోగ భద్రత అని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండారు భాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద విద్యుత్‌శాఖ ఉద్యోగులుగా నియమితులైన, టీఆర్‌వీకేఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ తమ సంఘం గౌరవాధ్యక్షురాలు కవిత కృషితోనే నేడు 20,903 ఉద్యోగాలు భర్తీ చేశారన్నారు. గత ప్రభుత్వాలు నెరవేర్చని హామీలు నేటి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం అభిమానం చాటిచెప్పడానికేనని ప్రతీ ఉద్యోగి జీవితాంతం రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ అహ్మద్, రాజేశ్వర్, రత్నం, టీఆర్ వీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల నాగరాజు, నర్సింలు, ఎల్లం, గోవింద్, నర్సింగం, సూరారం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి స్పందన కరువు

● ఒక్క దరఖాస్తుకు కూడా నోచుకోని ప్రజావాణి కార్యక్రమం

కౌడిపల్లి: ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి స్పందన కరువైంది. సోమవారం కౌడిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఒక్క దరఖాస్తు కూడా అందలేదు. మండల స్పెషలాఫీసర్ సలీంపాషాతో పాటు అన్ని శాఖల అధికారులు ప్రజావాణిలో పాల్గొన్నప్పటికీ, ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒక్క దరఖాస్తు కూడా అధికారులకు అందలేదు. మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నో సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నప్పటికీ అధికారులకు దరఖాస్తు చేసుకోవడంలేదు. గత ప్రజావాణి కార్యక్రమంలో వృద్ధాప్య పెన్షన్లు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం నిధుల కోసం మాత్రమే దరఖాస్తులు అందాయని అధికారులు వెల్లడిస్తున్నారు. కౌడిపల్లి, చిలప్‌చెడ్ ఉమ్మడి మండలాల్లో ఎంతో మంది సమస్యలతో పంచాయతీ కార్యాలయాలలో ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్యలు తీరకపోయినప్పటికీ మండల స్థాయిలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి రాకపోవడం చూసి పలువురు అధికారుల పనితీరుపై ఆరోపణలు చేస్తున్నారు. సమస్యలు పరిష్క రించడంలో మండల స్థాయి అధికారులు ఎన్నో సందర్భాల్లో విఫలమయ్యారని, అందుకే మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు చేయలేకపోయామని కౌడిపల్లి మండల పరిధిలోని రాయిలాపూర్, తిమ్మాపూర్, ధర్మాసాగర్, కౌడిపల్లి, మహ్మద్‌నగర్, కుకట్లపల్లి, భుజరంపేట్ తదితర గ్రామాలకు చెందిన పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేదిశగా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి మండలాలకు చెందిన ప్రజలు కోరుతున్నారు.



ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు



ప్రజావాణిలో దరఖాస్తును స్వీకరిస్తున్న అధికారులు

ప్రజావాణికి మూడు దరఖాస్తులు

నర్సాపూర్: నర్సాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ముగ్గురు దరఖాస్తులు అందజేశారు. అందులో రెండు పింఛన్ కోసం కాగా నర్సాపూర్ రాయరావు చెరువు అభివృద్ధి కోసం వెచ్చిస్తున్న నిధుల వివరాలు కోరుతూ సమాచార హక్కు కింద ఆర్డీవో వెంకటేశ్వర్లుకు యాదగిరి వినతిపత్రం అందజేశారు. కాగా ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు రావాల్సి ఉండగా, విద్యుత్ శాఖాధికారి గత వారం, ఇప్పుడు హాజరుకాలేదు.

డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కోసం దరఖాస్తులు

చిలప్‌చెడ్: చిలప్‌చెడ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం నలుగురు దరఖాస్తు చేసుకున్నారని తహసీల్దార్ మహ్మద్‌సాదత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణికి నాల్గు దరఖాస్తులు రాగా, మూడు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కోసం వచ్చాయని, ఒకటి విద్యుత్ దీపాలు, మురికి కాల్వల కోసం వచ్చిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ కిషోర్, వీఆర్వోలు ఎల్లయ్య, సంగయ్య, ఉస్మాన్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేటలో

శివ్వంపేట: శివ్వంపేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కౌసల్యాదేవి, తహసీల్దార్ యునూస్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కాగా నలుగురు దరఖాస్తు చేసుకున్నారు. నవాబుపేటలో ఆరు సంవత్సరాల క్రితం సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి వదిలేశారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మహేందర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఒకరు బీడీ కార్మిక పెన్షన్ కోసం, మరొకరు వికలాంగ పెన్షన్ కోసం, దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో బుచ్యానాయక్, సూపరిండెంట్ పాండురంగం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'వీఆర్వోలు అందుబాటులో ఉండాలి'

శివ్వంపేట: వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండి భూముల రికార్డులను సరి చేయాలని తహసీల్దార్ యునూస్ సూచించారు. సోమవారం నిర్వహించిన వీఆర్వోల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం నుంచి 28వ తేదీ లోగా ఒక్కో గ్రామానికి ముగ్గురు అధికారులు వెళ్లి రికార్డులను సరిచేయాన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మాలతి, ఇన్‌చార్జి ఆర్ఐ నర్సింగ్‌యాదవ్ పాల్గొన్నారు.

రికార్డులు సక్రమంగా నమోదు చేయాలి

● అంగన్‌వాడీ టీచర్ల సమావేశంలో సూపర్‌వైజర్ నాగమణి

చిలప్‌చెడ్: చిలప్‌చెడ్ మండల కేంద్రంలో సోమవారం సూపర్‌వైజర్ నాగమణి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు సమావేశం నిర్వహించారు. చేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ టీచర్లు సక్రమంగా రికార్డులు నమోదు చేయాలని ప్రభుత్వం అందించే సదుపాయాలు శిశువులకు అందేలా చూడాలని సూచించారు. మంగళవారం ప్రారంభమయ్యే 'అమ్మపాలు' కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ధనలక్ష్మి, జనాబాయి, శైనాజ్‌బేగం, ప్రమీల పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కొల్చారం: టాన్స్‌కో కార్మికులు సోమవారం మండల కేంద్రమైన కొల్చారంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేసినప్పటికీ కుటుంబాన్ని పోషించలేక ఆర్థిక ఇబ్బందులకు గురయ్యామన్నారు. కేసీఆర్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హన్మంతు, ఆంజనేయులు, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కరుణించని వరుణుడు... ఆందోళనలో రైతన్నలు

● ఎండిపోతున్న వరి, మొక్కజొన్న

● వేల ఎకరాల్లో పొలాలు బీటలు

కొల్చారం: అప్పులు చేసి పంటలు సాగు చేస్తే కాలం కలిసి రాకపోవడంతో పంటలు ఎండిపోవడంతో పలు గ్రామాల్లోని రైతులు గుండెలు బాదుకుంటున్నారు. కొల్చారం మండలం రంగంపేట, ఎనగండ్ల, మాందాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో వేసిన వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరుణుడు కరుణించకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. రంగంపేట శివారులో 24గంటలు కరెంటు సరఫరా చేసినప్పటికీ బోర్ల నుంచి నీరు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు లేక మొక్కజొన్న కూడా ఎండిపోతుందన్నారు. ప్రభుత్వం స్పందించి ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని రైతులు వేడుకుంటున్నారు.



రంగంపేటలో నీళ్లు లేక బీటలుబారిన వరిపొలం

'సీపీఎస్ విధానం రద్దు చేయాలి'

నర్సాపూర్‌రూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నర్సాపూర్‌లోని ఎంఈవో కార్యాలయం ఎదుట పోస్టుకార్డులతో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులను విధుల్లో చేర్చుకోవడంలో ప్రభుత్వం ఆలస్యం చేయడంతో వారికి పాత పెన్షన్ రావాల్సి ఉన్నా, సీపీఎస్ స్కీం వర్తింపజేయడంతో వారు అన్యాయానికి గురయ్యారన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముత్యాలు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నాగభూషణం, సుందర్‌రాజ్, మోహియోద్దీన్, శ్రీనివాస్‌రావు, సామ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజం

● ఎంఈవో జెమిని

నర్సాపూర్‌రూరల్: ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని ఎంఈవో జెమిని అన్నారు. సోమవారం నర్సాపూర్ మండలం ఆవంచ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న మధుసూదన్ పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈవో జెమిని మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, విధి నిర్వాహణలో ఉన్నప్పుడు చేసిన పనులే ఎప్పటికీ గుర్తుంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు వురు ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యా యులు శాలువ, పూలమాలలతో మధుసూదన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్య క్షుడు మాణయ్య, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు సత్యనారాయణ, లాలునాయక్, సామ్యానాయక్, రాజు, దన్ను, శంకరాచారి, చందర్ తదితరులు పాల్గొన్నారు.



మధుసూదన్‌ను సన్మానిస్తున్న నాయకులు

134 యూనిట్ల గొర్రెల పంపిణీ

నర్సాపూర్: రాష్ట్ర ప్రభుత్వం గొల్లకుర్మలకు పంపిణీ చేస్తున్న గొర్రెల యూనిట్లు మండలంలో మొదటి విడతలో 145 యూనిట్లు మంజూరు కాగా 134 యూనిట్లను పంపిణీ చేశామని మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు నత్నయపల్లి తప్పా మిగతా గ్రామాల్లో లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లు అందజేశామన్నారు. నత్నాయపల్లి 9, నర్సాపూర్‌లో రెండు యూనిట్లను కూడా త్వరలో అందజేస్తామని ఆయన తెలిపారు. మండలానికి గొర్రెలను కర్నూల్ జిల్లా నుంచి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు.

గురుకుల పాఠశాలకు మంజీర నీరు

కొల్చారం: గురుకుల పాఠశాలకు మంజీర తాగునీరు అందించేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కిషన్ తెలిపారు. సోమవారం కొల్చారంలో ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలోని 900 మంది విద్యార్థులకు తాగునీరు సరఫరా చేసేందుకు కొల్చారం నుంచి ప్రత్యేకంగా గురుకుల పాఠశాల వరకు పైపులైన్ వేసి నీరు సరఫరా చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజాగౌడ్, నాయకులు జయరాం రెడ్డి, ప్రభాకర్, సుదర్శన్, ఉపసర్పంచ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు వసతిగృహాల

సలహా కమిటీ సమావేశం

నర్సాపూర్: నర్సాపూర్ నియోజకవర్గ స్థాయి వసతిగృహాల సలహా కమిటీ సమావేశం మంగళవారం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తుండగా ముఖ్యఅతిథులుగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ రాజమణిమురళీ ధర్‌యాదవ్, ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఎంపీపీలు, జడ్పీటీసీలు హాజరవుతారన్నారు.

సిరిసిల్లకు తరలివెళ్లిన నాయకులు

నర్సాపూర్: కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో సిరిసిల్ల కార్యక్రమానికి నర్సాపూర్ నుంచి కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. డీసీసీ అధ్యక్షురాలు, మాజీ మంత్రి సునీతారెడ్డి నాయకత్వంలో అధికార ప్రతినిధి అంజనేయులుగౌడ్, యూత్ కాంగ్రెస్ మెదక్ పార్లమెంటు అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా, మండలాధ్యక్షుడు మల్లేశం, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యంగౌడ్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పాపిరెడ్డి, జీవన్‌రెడ్డి, సురేష్‌నాయక్ ఉన్నారు.

మాసాయిపేటలో మహంకాళి జాతర

- అలరించిన పోతరాజుల నృత్యాలు, ఆకట్టుకున్న రంగం



మహంకాళి జాతరలో రంగం

వెల్దుర్తి: వెల్దుర్తి మండలం మాసాయిపేటలో జరుగుతున్న మహంకాళి జాతర ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. మహంకాళమ్మ ఆలయంలో సాంప్రదాయబద్దంగా నిర్వహించే గావురంగం, పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. భక్తులు, మహిళలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొని దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ సిద్దిరాములుగౌడ్, మాజీ సర్పంచ్ నాగరాజు, మాజీ ఎంపీటీసీ అశోక్ పాల్గొన్నారు.

'నామినేటెడ్ పోస్టుల్లో దళితులకు సముచిత న్యాయం చేయాలి'

తూప్రాన్: తెలంగాణ ఉద్యమంలో పోరాడిన దళితులకు నామినేటెడ్ పోస్టుల్లో సముచిత న్యాయం కల్పించాలని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బండి భూపాల్ కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నామినేటెడ్ పోస్టులలో దళితలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో 2001 నుంచి ఉద్యమంలో పాల్గొన్న దళితులకు నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించలేదన్నారు. మార్కెట్ కమిటీ, గ్రంథాలయ సంస్థ, దేవాలయ చైర్మన్లుగా దళితులకు అవకాశం కల్పించలేదన్నారు. రానున్న రోజుల్లో చేపట్టే నామినేటెడ్ పోస్టుల భర్తీలో దళితులను చైర్మన్లుగా నిమమించాలన్నారు. ఇందులో తూప్రాన్ పట్టణ నాయకులు వడియారం వెంకటేశ్, పర్స పోచేందర్‌లు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

నార్సింగి(చేగుంట): హరితహారం మూడో విడత కార్యక్రమంలో భాగంగా మిషన్‌కాకతీయ పనులకు సంబంధించి మొక్కల పెంపకాన్ని చేపట్టారు. మండలకేంద్రమైన నార్సింగిలోని పలు చెరువులు, కుంటల వద్ద ఇరిగేషన్ ఏఈ మమత ఆధ్వర్యంలో స్థానిక నాయకులు మొక్కలు నాటారు. మిషన్‌కాకతీయ ద్వారా జరుగుతున్న చెరువులు, కుంటల చుట్టుపక్కల మొక్కలు నాటుతున్నామని, దాని ద్వారా కట్ట తెగిపోకుండా మొక్కలు కాపాడే అవకాశం ఉంటుందని ఇరిగేషన్ ఏఈ మమత తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి సొసైటీ చైర్మన్ తావుర్యానాయక్, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, టీఆర్ఎస్ నాయకులు రాజేందర్‌రెడ్డి, కుమ్మరి నర్సింలుతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్లాట్‌ఫారాలకు భూమిపూజ

తూప్రాన్: తూప్రాన్ ఆర్టీసీ బస్టాండ్‌కు మంజూరైన ఫ్లాట్‌ఫాంలకు సోమవారం నిర్మాణం చేసేందుకు భూమిపూజ నిర్వహించారు. సిద్దిపేట ఆర్టీసీ డిఫో మేనేజర్ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్‌శాఖ ఏఈ రాంచందర్, ఎంపీపీ గుమ్మడి శ్రీనివాస్‌లు భూమిపూజ చేశారు. తూప్రాన్ ఆర్టీసీ బస్టాండ్‌లో 3 ప్లాటుఫాంలు నిర్మించేందుకు రూ. 30లక్షలు రవాణాశాఖ నుంచి మంజూరు కాగా, ప్రస్తుతమున్న బస్టాండ్ స్లాబులు తొలగించి రేకులు వేసేందుకు గడ ప్రత్యేక నిధులు రూ.35లక్షలు మంజూరయ్యాయి. నిర్మాణం చేయకుండా బస్టాండ్‌ను పూర్తిగా తొలగించి ఫ్లాట్‌పారం నిర్మించాలని ఎంపీపీ దరఖాస్తు చేశారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

చేగుంట: చేగుంట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్ డేను నిర్వహించారు. చేగుంటలోని శ్రీకృష్ణవేణి పాఠశాల ఆవరణలో మండలంలోని పలువురు డాక్టర్లను సన్మానించి వారు పేద ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. డాక్టర్లు ప్రాణదాతలని, డాక్టర్లు లేకుంటే రోగాల భారిన పడిన వారు బతకలేరని, డాక్టర్లు ఉచితంగా పేద ప్రజలకు సేవలు అందించి డాక్టర్ విలువను కాపాడాలని కోరారు. చేగుంటకు చెందిన హోమియో వైద్యురాలు డాక్టర్ విమలతో పాటు పలువురు డాక్టర్లను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు దాసోజి వీరబ్రహ్మం, మంచుకట్ల శ్రీనివాస్, లింగమూర్తి, నర్సింలు, అనిల్‌తో పాటు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

'40వేల మొక్కల లక్ష్యం పూర్తి చేయాలి'

తూప్రాన్: తూప్రాన్ మండలంలో హరితహారం లక్ష్యం పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తూప్రాన్ ఆర్డీవో ఓజే మధు, ఎంపీడీవో శ్రీనివాస్‌రావులు సూచించారు. సోమవారం గ్రామస్థాయి హరితహారం ఇన్‌చార్జి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో 40వేల మొక్కలు ఖచ్చితంగా నాటాలని, అందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని వారు సూచించారు. జిల్లా కలెక్టర్ సిద్దిపేట జిల్లా నుంచి ప్రత్యేకంగా 20వేల మొక్కలు తెప్పిస్తున్నారని, 6 అడుగుల ఎత్తుండే మొక్కలు ప్రత్యేకంగా నాటి రక్షించాలన్నారు. గట్లపై టేకు మొక్కలు నాటాలని, బ్లాక్‌ల్లో సుమారు 2లక్షల



అధికారుల సమీక్షంలో ఆర్డీవో మధు, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు

మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. 50శాతం బ్లాకుల్లోనే మొక్కలు నాటే ప్రణాళిక చేసుకుంటే లక్ష్యం నెరవేరుతుందన్నారు. బ్లాకుల్లో నిలగిరి, టేకు, ఈత చెట్లు నాటేందుకు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఇందులో ఈవోపీఆర్డీ రాఘవరావు, ఐకేపీ ఏపీఎం రామకృష్ణ, ఈజీఎస్ ఏపీవో అనిల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఐకేపీ, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీవో విచారణ

చేగుంట: మండల పరిధిలోని రుక్మాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో బాలుడికి కారం పెట్టిన ఆయా విషయమై రామాయంపేట సీడీపీవో జ్యోతిర్మయి సోమవారం విచారణ నిర్వహించారు. రుక్మాపూర్ అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి అంగన్‌వాడీ కార్యకర్త బాలమణి ఆయాగా పనిచేస్తున్న మంజులతో ఆనాటి వివరాలను సేకరించారు. అనంతరం బాధిత బాలుడు రోహిత్‌తో పాటు తల్లిదండ్రులను, గ్రామస్థులను విచారించారు. బాలలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించడం ద్వారా పాఠశాలకు వెళ్లే ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులపట్ల కర్కషంగా వ్యవహరించే ఎరినైనా ఊరుకునేదిలేదని, ఇక ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు సమాచారం ఇస్తున్నట్లు తెలిపారు. చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులకు కలగజేయకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తామని, టీచర్లు కూడా స్థానిక ఉండి



విచారణ చేస్తున్న సీడీసీవో జ్యోతిర్మయి

తప్పులను తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ విచారణలో సూపర్‌వైజర్ అంజమ్మ, అంగన్‌వాడీ టీచర్ బాలమణి, గ్రామస్థులు రాంచంద్రం, పరమేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

మండల కేంద్రాల్లో 'ప్రజావాణి'

చేగుంట: ప్రజల విజ్ఞప్తులు స్వీకరించే ప్రజావాణి కార్యక్రమం చేగుంట, నార్సింగి మండలకేంద్రాల్లో సోమవారం నిర్వహించారు. చేగుంటలో 17 దరఖాస్తులు రాగా ప్రత్యేకించి బీడీ కార్మికుల పెన్షన్, రెవెన్యూకు సంబంధించిన అంశాలను దరఖాస్తు చేసుకున్నారు. చేగుంటకు చెందిన పెంటమ్మ మరుగుదొడ్డి నిర్మాణం కోసం, కర్నాల్‌పల్లికి చెందిన రాజమణి, లలిత, బీడీ, ఒంటరి మహిళల పింఛన్ కోసం, వడియారానికి చెందిన వెంకట్‌గౌడ్ సర్వేనెంబర్ 638 సర్వేనెంబర్‌లో ఈతచెట్ల పెంపకంకోసం దరఖాస్తు చేసుకోగా మరికొందరు డబుల్ బెడ్రూం, రెవెన్యూ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నారు. చేగుంట తహశీల్దార్ విజయలక్ష్మి, నార్సింగి తహశీల్దార్ కృష్ణవేణి, ఈవోపీఆర్డీ



ప్రజావాణిని నిర్వహిస్తున్న ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి

ఉమాదేవి, ఏపీవో ఆదినారాయణతో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మొక్కలను దత్తత తీసుకోవాలి

తూప్రాన్‌రూరల్: మొక్కలను నాటడంతోనే సరిపోదని,వాటిని కంటికి రెప్పలా పెంచి పెద్ద చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి రామాంజనేయులు విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి కొన్ని మొక్కలను దత్తత తీసుకొని పెంచాలని చెప్పారు. మండలంలోని అల్లాపూర్ శివారులోగల బాలుర గురుకుల పాఠశాలలో సోమవారం నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఆయన స్థానిక రెవెన్యూ అధికారులు, ఉపాధ్యాయులతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పచ్చదనంతోనే కాలుష్యం సమస్య దూరమై పర్యావరణం పరిరక్షించబడుతుందని తెలి



మొక్క నాటుతున్న ఇన్‌చార్జి డీఆర్వో రామాంజనేయులు

పారు. కార్యక్రమంలో తూప్రాన్ తహసీల్దారు గంగాధర్‌రావు, అల్లాపూర్ వీఆర్వో ప్రవీన్, పాఠశాల ప్రిన్సిపాల్ దత్తాత్రేయ శర పాల్గొన్నారు.

ఆర్యవైశ్యచైతన్య పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశంగుప్త

మనోహరాబాద్ (తూప్రాన్): ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షుడిగా మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌కు చెందిన మాదంశెట్టి వెంకటేశంగుప్తను నియమించారు. హైదరాబాద్ కొత్తపేటలో ఆదివారం రాత్రి జరిగిన వైశ్య సమ్మేళనంలో జాతీయ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్‌గాంధీ నియామకపు పత్రం అందజేశారు. వైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. వెయ్యి కోట్లు నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు కాలువ సుజాత తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో చోరీ

- దుకాణం వెనుక నుంచి కన్నం వేసిన దొంగలు

వెల్దుర్తి: వెల్దుర్తి మండల కేంద్రంలో ఓ జనరల్ స్టోర్‌లో దొంగలు షాపు వెనుక నుంచి కన్నం వేసి చోరీకి పాల్పడ్డారు. వెల్దుర్తి మండల ఉప్పులింగాపూర్ గ్రామానికి చెందిన వ్యాపారి సంతోష్‌కుమార్ కొన్నేళ్లుగా వెల్దుర్తిలో జనరల్ స్టోర్ దుకాణం పెట్టుకొని వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి వ్యాపారం ముగించుకుని దుకాణానికి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. సోమవారం ఉదయం దుకాణం తెరిచిచూడగా సామగ్రి చిందరవందరగా పడి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా వెనుక భాగం నుంచి దొంగలు గోడకు కన్నం వేసి రూ. 8 వేల నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపాడు. పక్కనే ఉన్న బంగారం దుకాణంలో చోరీ చేసేందుకు కన్నం వేశారు. వేసిన కన్నం లోపలికి దూరేందుకు వీల్లేకుండా ఉండడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఎస్ఐ నాగరాజు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దుకాణ యాజమాని సంతోష్‌కుమార్ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

మండల విశ్వకర్మ అధ్యక్షుడిగా రమేష్‌చారి

మనోహరాబాద్ (తూప్రాన్): మనోహరాబాద్ మండల విశ్వకర్మ కమిటీ అధ్యక్షుడుగా వడ్ల రమేష్‌చారి (ముప్పిరెడ్డిపల్లి)ని ఎన్నుకున్నారు. ప్రధానకార్యదర్శిగా జొన్నోజి శ్రీధర్‌చారి (కాళ్లకల్), ఉపాధ్యక్షులుగా వడ్ల నర్సింహాచారి (ఫోతారం), సంయుక్తకార్యదర్శిగా ఎం. నారాయణచారి (జీడిపల్లి), వడ్ల పెంటయ్య (రంగాయపల్లి), కోశాధికారిగా వడ్ల మహేష్‌చారి (కోనాయపల్లి), ఆర్గనైజర్‌గా యాదగిరిచారి (లింగారెడ్డిపేట)లను ఎన్నుకున్నారు.

మొక్కలపై నిర్లక్ష్యం

- హరితహారంలో నాటిన వాటిని పట్టించుకోని వైనం
- జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు


చేర్యాల మండలం తాడూరు గ్రామపంచాయతీ ఆవరణలో ఎండిపోయిన మొక్కలు

చేర్యాల : హరితహారంలో నిర్లక్ష్యపు నీడలు కమ్ముకున్నాయి. మొక్కలు నాటిన రోజున్న ఆర్భాటం పరిరక్షణలో కానరాకుండా పోతుంది. మొక్కల సంరక్షణకు ట్రీగార్డులు అందించడంతో పాటు ఎండిపోకుండా వాటర్‌ట్యాంకర్ల ద్వారా నీటిని పట్టాలని అధికారులు సూచించినా క్షేత్రస్థాయిలో సిబ్బంది పెడ చెవినపెడుతున్నారు. ఎప్పటికప్పుడు పనులను మండలస్థాయి అధికారులు పర్యవేక్షిస్తున్నప్పటికీ హరితరక్షణ కమిటీలు పేరుకే పరిమితయ్యాయి. మూడోవిడత కార్యక్రమంలో భాగంగా చేర్యాల మండలంలోని మొక్కలు నాటారు. జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి చెప్పిన మాట ప్రకారం ఆరుఫీట్ల ఎత్తులో ఉన్న మొక్కలను అందించడంతో పాటు ముందస్తుగా ట్రీగార్డులు ఏర్పాటు చేయించారు. నీటివాడకానికి సంబంధించిన వనరులను సైతం సూచించారు. మొక్కలను సంరక్షించాలని సంబధిత సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అయితే మొక్కలకు నీరుపట్టడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో మొక్కలు మూడువారాలకు చేరుకోకుండానే ఎండిపోతున్నాయి. అందుకు చేర్యాల మండలంలోని తాడూరు, చిట్యాల, దానంపల్లి, కొమురవెల్లి మండలంలోని కిష్టంపేట తదితర గ్రామాల్లో ఈ దుస్థితి నెలకొంది.

ఆదర్శం..
మర్రిముచ్చాల గ్రామసర్పంచు

- రాజకీయంతో పాటు వ్యవసాయం పనుల్లో రాణిస్తున్న వంగా రాణి


పొలం పనుల్లో వంగా రాణి

చేర్యాల : రాజకీయాలు వంట పట్టడంతో పలువురు ప్రజాప్రతినిధులు కులవృత్తులు, వ్యవసాయాన్ని సైతం విడనాడుతున్న ప్రస్తుత సమాజంలో కొమురవెల్లి మండలం మర్రిముచ్చాల గ్రామసర్పంచు వంగా రాణినర్సిరెడ్డి సాగుపై మమకారాన్ని వీడకుండా వ్యవసాయంచేస్తూ ఆదర్శంగా నిలుస్తుంది. ఆమె భర్త నర్సిరెడ్డి ప్రభుత్వ ఉద్యోగి. అయినా ఆమె వ్యవసాయానికి దూరం కాకుండా సాధారణ కూలీలతో మమేకమై పనులు నిర్వహిస్తుంది. ఓ పక్క ప్రజాసమస్యల పరిష్కారానికి పాటుపడుతూనే మరో పక్క అన్నపూర్ణగా నిలుస్తుంది. టీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలిగా ఇటీవల ఎంపికైన నేపథ్యంలో ప్రజాప్రతినిధిగా, నాయకురాలితో పాటు రైతుమహిళగా రాణిస్తూ అందరి మన్ననలు అందుకుంటుంది. ఉద్యోగ కుటుంబానికి చెందినా మట్టిపరిమళంలోనే ఆనందం ఉందని, వ్యవసాయమంటేనే మక్కువ ఉంటుందని ఆమె అంటారు. గ్రామసర్పంచుగా ఎన్నికైన నాటినుండి మర్రిముచ్చాల గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న క్రమంలో కొమురవెల్లి కొత్తమండలం కావడంతోనే టీఆర్ఎస్ అధిష్ఠానం మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమించారు. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలెన్ని ఉన్నప్పటికీ, వ్యవసాయబావి వద్దకు వెళ్లనిదే తృప్తి ఉండదని చెబుతుంది. అంతేకాకుండా చురుకైన మహిళా ప్రజాప్రతినిధిగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో సిద్దిపేట జిల్లానుండి ఇటీవల పలువురు సర్పంచులను గుజరాత్ రాష్ట్రానికి పంపించిన నేపథ్యంలో ఉమ్మడి చేర్యాల మండలం నుంచి వంగా రాణిని ఎంపిక చేశారు. తన రాజకీయ చతురతతో తనదైనశైలిలో వ్యవహరిస్తున్న ఈమె ప్రస్తుతం ఖరీఫ్‌లో వరి, పత్తిని సాగుచేస్తున్నారు. కూలీలతో కలిసి రోజువారీగా పొలంలో అడుగుపెట్టి కలుపుతీయడాన్ని చూసి పలువురు అభినందిస్తున్నారు.

ఊరినిండా రాళ్లు.. గుట్టలే. ఎక్కడ చూసినా స్పల బండలే ఉంటాయి. ఇళ్లు కట్టాలన్నా.. ఇంటి చుట్టూ గోడ నిర్మించాలన్నా.. ఎకరాల కొద్దీ పొలాల చుట్టైనా వారు బండలే పాతుతారు. అదే ఈ ఊరి ప్రత్యేకత. ఇక ఎవరికైనా ఈ గ్రామం పేరు చెప్పాలంటే రాళ్లే చిరునామా. అందుకే ఈ ఊరికి రాళ్ల జనగామ అని పేరు. ఇక ఈ గ్రామంలో ఒకప్పుడు వడ్డెరులు ఎక్కువగా ఉండేవారు. ఎవరి ఇంటి చుట్టూ అయినా కంచె నిర్మించాలంటే వెంటనే వారు సల్పలను పాతే వారు. ప్రతిఫలంగా రైతులు వారికి ధాన్యం ఇచ్చేవారు. ఇక ఈ ఊరికి కాస్త దగ్గల్లో స్టేషన్ జనగామ ఉంది. రెండింటి పేరు ఒకటే కావడంతో దీనికి రాళ్ల జనగామగా పేరొచ్చింది. ఊర్లో రాళ్లు తగ్గుతున్నాయి కానీ దీనికున్న ప్రత్యేకత మాత్రం ఇప్పటికీ అలాగే ఉంది. గ్రామంలో ప్రస్తుతం కూడా పెద్దపెద్ద ఇళ్ల చుట్టూ సల్పరాళ్లనే ప్రహరీల్లాగా ఏర్పరుచుకోవడం విశేషం. ఈ గ్రామంపై ప్రత్యేక కథనం..


స్థలాల చుట్టూ ఏర్పడిన సల్పలు

రాళ్లే.. ఆ ఊరి చిరునామా!

హుస్నాబాద్ : ఈ ఊర్లో ఎక్కడ చూసినా సల్పరాళ్లే(బండలు) దర్శనమిస్తాయి. ఇళ్లకు ప్రహరీలకు.. పంట పొలాలు.. పశువుల కొట్టాల కంచెలకు అన్నింటికి ఈ రాళ్లనే ఉపయోగిస్తారు. గ్రామంలో కిలో మీటర్ల పొడవున సల్ప రాళ్లు పాతి ఉంటాయి. అందుకే ఈ గ్రామానికి రాళ్ల జనగామగా అని పేరు వచ్చింది.

అక్కన్నపేట మండలం జనగామ శివారులో అడుగుపెట్టాగానే మనకు కనబడేది సల్ప రాళ్లు. గ్రామ రోడ్డుకు ఇరువైపుల ఇవే కనపడతాయి. ఇళ్ల నిర్మాణంలో కూడ మట్టి గోడలు కాకుండా పై కప్పు వరకు రాళ్లతో నే గోడలు కట్టి ఉంటాయి. మట్టితో కడితే ఖర్చు ఎక్కువ అవుతుందనే ఉద్దేశంతో ఇక్కడ అందరూ రాళ్లతోనే నిర్మించుకుంటారు. ఈ గ్రామంలో దాదాపు 100కు పైగా వడ్డెర కుటుంబాలున్నాయి. గ్రామంలోని పెద్దబండ, ఖనిలబండ, గుడిబండ, ఎలుకల గుట్ట, మైసమ్మ గుట్ట వంటి చుట్టు గుట్టలు ఉన్నాయి. బండలు కొట్టి జీవనం సాగించే వడ్డెరలు తోటలకు, పశువుల కొట్టాలకు, పంట పొలాల చుట్టూ కంచెలు ఏర్పాటు చేసేందకు బండ్లలో సల్పలు (బండ) తీసుకొని వస్తారు. వాటిని స్థలాల చుట్టూ పాతి రైతులు ఇచ్చే డబ్బులతో జీవనోపాధి పొందేవారు. తక్కువ ఖర్చు అవుతుండటంతో గ్రామంలో అందరూ నిర్మాణాలు అన్ని బండలతోనే చేపట్టారు.

పూర్వికులు నిర్మాణాలకు ఎక్కువగా రాళ్లనే ఎక్కువగా ఉపయోగించడంతో దీనికి రాళ్ల జనగామగా పేరు వచ్చింది. ఈ గ్రామంలో పంటలు సమృద్ధిగా పండేవని, జంతువులు, పశువులు పంటలను పాడు చేయకుండా ఈ సల్పలను పాతే వారు. రైతులు ఇచ్చే ధాన్యంతో వడ్డెరలు పంట పొలాలకు, ఇళ్ల ప్రహరీలకు ఇతర నిర్మాణాలకు ఉచితంగా ఈ సల్పలు పాతి ఇచ్చేవారు. జిల్లా కేంద్రమైన స్టేషన్ జనగామ ఈ గ్రామానికి 50 కిలో మీటర్ల దూరంలో ఉంది. రెండు జనగామలుండటంతో దీన్ని రాళ్ల జనగామ అంటేనే ప్రజలకు తెలుస్తుంది. ప్రస్తుతం క్రమేపీ సల్పలు కనుమరుగు అవుతున్నా పేరు మాత్రం రాళ్ల జనగామ అంటేనే అందరికి తెలుస్తుంది. ఈ గ్రామానికి ఉద్యమ చరిత్ర కూడ ఉంది. తెలంగాణ సాయుధ పోరాటంలో ఈ గ్రామస్థులు తమ వంతు పాత్ర పోషించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఘట్టాలు ఉన్నాయి. రెండు దశాబ్దాల క్రితం రాళ్ల జనగామ అంటే వామపక్ష పార్టీలకు పెట్టని కోటగా ఉండేది క్రమేపి ఆ కోటలు తగ్గుతూ వస్తున్నాయి. ముఖ్యంగా ఈ గ్రామంలో రాజకీయ, సామాజిక చైతన్యం ఎక్కువ.

రాళ్లు కనుమరుగవుతున్నాయి

ఒకనాడు గ్రామంలో మొత్తం రాళ్లే ఉండేవి. ప్రస్తుతం క్రమేపి తగ్గుతున్నాయి. అయినా ఊరు పేరు మాత్రం రాళ్ల జనగామగా గుర్తింపు ఉంది. వెనుక మట్టి గోడలు పెట్టెందుకు ఆర్థిక భారం పడుతుండటంతో పశువుల కొట్టాలకు, పొలాలకు, ఇళ్ల ముందు ఈ సల్పలను ఏర్పాటు చేసుకునేవాళ్లు.

- కాసర్ల అశోక్‌బాబు, ఎంపీటీసీ


ఇంటి చుట్టూ ప్రహరీలా..


పశువుల పాక చుట్టూ..

- ఎటు చూసినా రాళ్లే.. అదే ఆ ఊరికి ప్రత్యేకత
- రాళ్ల జనగామగా గుర్తింపు
- ఊరి నిండా ఒకప్పుడు గుట్టలే
- వాటి ద్వారా వడ్డెరలు ఉపాధి పొందేవారు
- ఇళ్లు, పొలాల చుట్టూ సల్పబండల ఏర్పాటు
- నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాడిన ఊరు
- రాజకీయ, సామాజిక చైతన్యంలోనూ ముందు..



తాతల కాలం నుంచి ఆ పేరే వస్తున్నది

మా తాతల కాలం నుంచి మా ఊరికి రాళ్ల జనగామ అనే పేరు ఉంది. ఇప్పుడు బండ కొట్టె వాళ్లు తక్కువయ్యారు. రాళ్లు కూడు తగ్గాయి. రోడ్డుకిరువైపుల ఉండే సల్పలు రోడ్డు విస్తరణలో పోయాయి. అయినా ఇప్పటికీ మా గ్రామానికి ఉండే ప్రత్యేకత అలాగే ఉంది. ఏళ్ల తరబడిగా మేము ఇళ్ల చుట్టూ రాళ్లనే ఏర్పరుచుకుంటూ వస్తున్నాం.

- అల్లాడి రవీందర్, ఉపసర్పంచ్

రాళ్ల జనగామ అంటేనే తెలుస్తుంది



ఈ ప్రాంతంలోనే రెండు జనగామలుండటంతో రాళ్ల జనగామ అంటేనే దూర ప్రాంతాల వారికి తెలుస్తుంది. చాలా కాలం క్రితం సల్పలే ఎక్కువగా ఉండేవి. ప్రస్తుతం అభివృద్ధిలో భాగంగా తీసేస్తున్నారు. ఇక్కడ సమృద్ధిగా పంటలు పండేవి. వడ్డెరల వృత్తి అయిన బండలను కొట్టి రైతుల పొలాల చుట్టు, ఇతర నిర్మాణాలకు పాతి జీవనోపాధి పొందేవారు.

- బొడ్డు ఈశ్వర్, సర్పంచ్



తక్కువ ఖర్చు అయ్యేది

మా గ్రామంలో వడ్డెర కుటుంబాలు ఎక్కువ ఉన్నాయి. దీనికి తోడు గుట్టలున్నాయి. వారి జీవనోపాధికి బండలు కొట్టి పాతే వారు. మట్టితో నిర్మాణం చేస్తే ఎక్కువ ఖర్చు అయ్యేది. సల్పలు పాతితే తక్కువ ఖర్చుతో నిర్మాణాలు జరిగేవి. అందుకే ఎక్కువగా రాళ్లతోనే నిర్మాణాలు చేశారు.

- ఎన్. వేణుగోపాల్‌రెడ్డి, గ్రామస్థుడు

'మంజీరా' పైలాన్ వృథా


కళాహీనంగా తయారైన మంజీర పథకం పైలాన్

- రూ. లక్షలు వెచ్చించి గాలికి వదిలేశారు
- పథకం మారింది.. పైలాన్ పట్టించుకునే నాథుడే లేడు

తూప్రాన్: భారీ వినూత్న పథకాలు అమలు చేస్తున్నపుడు గుర్తుండే విధంగా పైలాన్లను ఏర్పాటు చేస్తుంటారు. ఓ పథకానికి చిహ్నంగా రూ. లక్షలు వెచ్చించి పైలాన్లను ఏర్పాటు చేశారు. ఆ పైలాన్‌ను ఇప్పుడు ఎవరూ పట్టించుకోకపోవడంతో కళాహీనంగా తయారైంది. మెదక్ జిల్లా తూప్రాన్‌లో ఏర్పాటు చేసిన మంజీరా తాగునీటి పథకం పైలాన్ పిచ్చిమొక్కలతో నిండిపోయింది. వివరాల్లోకి వెళితే.. దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఉమ్మడి మెదక్ జిల్లాలోని గీతారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంతో పాటు, దొమ్మాట, నర్సాపూర్, రామాయంపేట నియోజకవర్గాలకు తాగునీరు అందించేందుకు మంజీరా తాగునీటి పథకం ప్రారంభించారు. 2006లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హడ్కో రూ. 100 కోట్లతో శంకుస్థాపన చేశారు. ఆ పథకం పైలాన్‌ను తూప్రాన్ పట్టణంలో ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. పంచాయతీరాజ్ తాగునీటి సరఫరా విభాగం రూ. 6 లక్షలు వెచ్చించి మంజీరా తాగునీటి పథకం పైలాన్‌ను నిర్మించింది. మంజీరా తాగునీటి పథకాన్ని తూప్రాన్ పట్టణంలో మొదటిసారిగా 2009లో మాజీ మంత్రి గీతారెడ్డి ప్రారంభించారు. మంజీరా తాగునీటి పథకంలో పలుదపాలుగా చేసిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ శిలాఫలాలు ఇదే పైలాన్‌లో ఏర్పాటు చేశారు. 2006లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో వేసిన శిలాఫలకం అధికార్ల నిర్లక్ష్యంతో అప్పట్లోనే పగిలిపోయి ముక్కలైంది. అప్పట్లో ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి ఈ పథకం నుంచి రామాయంపేట నియోజకవర్గాన్ని తొలగించడంతో రాజశేఖర్‌రెడ్డి వేసిన శిలాఫలకం వద్ద నిరసన తెలిపారు. 2014 వరకు మంజీరా తాగునీటి పథకం పైలాన్‌ను అధికారులు నిర్వహిస్తు వచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటవడం, మంజీరా తాగునీటి పథకం మార్చేసి మిషన్‌భగీరథ పథకం ప్రవేశపెట్టారు. దీంతో తూప్రాన్‌లో నిర్మించిన పైలాన్‌ను నీటి సరఫరా విభాగం అధికారులు పట్టించుకోవడమే మానేశారు. లక్షలు వెచ్చించి నిర్మించిన తాగునీటి పథకం పైలాన్ పిచ్చిమొక్కలతో నిండిపోయింది. పైలాన్ వద్ద చుట్టూర ఆందంగా ఉండేందుకు ఏర్పాటు చేసిన గ్రాస్ (గడ్డి) ఎండిపోయింది. పైలాన్ నిర్వహణ చేపట్టిన కాలంలో ఎంతో అహ్లాదం కల్గించగా, నేడు బర్రెలు సంచరిస్తున్నారు. పైలాన్ చుట్టూ గ్రాస్ ఏర్పాటు చేసి పార్కుగా చేస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.


పైలాన్ చుట్టూ మొలిచిన గడ్డి, పిచ్చిమొక్కలు


పిచ్చిమొక్కలతో నిండిపోయిన పైలాన్ ఏరియల్ వ్యూ

At present member nations of NATO?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
   1) England 2) India
   3) South Africa 4) Australia
2. **105th Indian Science Congress 2018 to be held in**
   1) Osmania University, Hyderabad
   2) S.V.University, Tirupati
   3) University of Mysore, Mysore
   4) University of Mumbai, Mumbai
3. **Find the wrong pair?**
   1) National Voters Day : January 25
   2) National Science Day : February 28
   3) National Mathematics Day : March 22
   4) National Civil Services Day : April 21
4. **Name the largest economy in the European Union (EU)?**
   1) United Kingdom 2) France
   3) Germany 4) None of these
5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
   1) Ministry of Home Affairs
   2) Ministry of Law and Justice
   3) Ministry of Women and Child Development
   4) Ministry of Human Resource Development
6. **The United Nations declared 2017 as…..**
   1) International Year of Family Farming
   2) International Year of Soils
   3) International Year of Pulses
   4) International Year of Sustainable Tourism for Development
7. **Nobel Prizes are awarded every year in …..**
   1) 5 categories 2) 6 categories
   3) 7 categories 4) 8 categories
8. **Find the Indirect Tax?**
   1) Income Tax 2) Corporate Tax
   3) Gift Tax 4) Goods and Service Tax
9. **National Democratic Alliance (NDA) was founded in**
   1) 1998 2) 1999 3) 2000 4) None of these
10. **At present member nations of NATO?**
    1) 27 2) 28 3) 29 4) None of these
11. **Who is associated with Bachpan Bachao Andolan?**
    1) Medha Patkar 2) Anna Hazare
    3) Baba Amte 4) Kailash Satyarthi
12. **Income Tax Day observed every year in India on…..**
    1) June 29 2) July 24
    3) August 29 4) September 15
13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
    1) North Korea 2) South Korea
    3) Bolivia 4) Myanmar
14. **Who is Takehiko Nakao?**
    1) The President of New Development Bank
    2) The President of Asian Development Bank
    3) The President of World Bank
    4) The President of Asian Infrastructure Investment Bank
15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
    1) Harmanpreet Kaur 2) Poonam Raut
    3) Rajeshwari Gayakwad
    4) Mithali Raj
16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
    1) Mauritius 2) Trinidad and Tobago
    3) Jamaica 4) Panama
17. **Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..**
    1) 24 July 2017 2) 25 July 2017
    3) 26 July 2017 4) 27 July 2017
18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?**
    1) Veerappa Moily 2) Shashi Tharoor
    3) Ashwani Kumar 4) None of these
19. **Rahul Chaudhari is associated with which sport?**
    1) Billiards 2) Hockey
    3) Shooting 4) Kabaddi
20. **Who among the following person is NOT associated with BRICS countries?**
    1) Mauricio Macri 2) Vladimir Putin
    3) Jacob Zuma 4) Xi Jinping
21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
    1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
    2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by

FOR ALL COMPETITIVE EXAMS

defeating Stan Wawrinka (Switzerland).
    3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
    4) All of the above
22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**



    1) Amitabh Bachchan
    2) Shah Rukh Khan
    3) Priyanka Chopra 4) None of these
23. **Match the following?**

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. **Shikha Sharma is the MD & CEO of……**
    1) Kotak Mahindra 2) AXIS Bank
    3) HDFC Bank 4) ICICI Bank
25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
    1) Arvind Subramanian
    2) Arvind Panagariya
    3) Ajit Kumar Doval
    4) Nand Kishore Singh (N. K. Singh)
26. **The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..**
    1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July
27. **The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..**
    1) New Delhi 2) Mumbai
    3) Chennai 4) Hyderabad
28. **Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..**
    1) Bahujan Samaj Party (BSP)
    2) Samajwadi Party (SP)
    3) Nationalist Congress Party (NCP)
    4) All India Trinamool Congress (AITC)
29. **The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..**
    1) World Trade Organisation (WTO)
    2) World Economic Forum (WEF)
    3) International Monetary Fund (IMF)
    4) Organisation for Economic Co-operation and Development (OECD)
30. **Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?**
    1) FICCI 2) FIPO
    3) FSSAI 4) None of these
31. **Which of these are payment banks in India?**
    1) Airtel Payments Bank
    2) Paytm Payments Bank
    3) India Post Payments Bank
    4) All of the above
32. **Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..**
    1) New Delhi 2) Mumbai
    3) Bengaluru 4) Hyderabad
33. **What is the 'Malabar Exercise 2017'?**
    1) It is the naval exercise amongst USA, UK and India.
    2) It is the naval exercise amongst Russia, Japan and India.
    3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
    4) It is the naval exercise amongst USA, India and Japan.
34. **Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)**
    1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan
35. **Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………**
    1) WTO 2) WHO 3) ILO 4) WEF
36. **Find the correct statement?**
    1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
    2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
    3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
    4) All of the above
37. **Name the trophies/Cups which are associated with Tennis?**
    1) Davis Cup 2) Hopman Cup
    3) Fed Cup 4) All of the above
38. **The current Central Vigilance Commissioner of India?**
    1) K.K.Venugopal 2) K.V.Chowdary
    3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

1) 1	6) 4	11) 4	18) 3	25) 4	32) 1
2) 1	7) 2	12) 2	19)4	26) 3	33) 4
3) 3	8) 4	13) 3	20) 1	27) 4	34) 1
4) 3	9) 1	14) 2	21) 4	28) 1	35) 2
5) 3	10) 3	15) 4	22) 3	29) 3	36) 4
		16) 4	23) 4	30) 3	37) 4
		17) 2	24) 2	31) 4	38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 382
పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 29 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2
అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.
